www.epaper.asthramdaily.com

RNI : TGTEL/25/A1872

సామాన్యుడి అస్త్రం

తెలుగు దిన పత్రిక

సంగారెడ్డి- హైదరాబాద్ | సోమవారం, నవంబర్2,2026 | ఎడిటర్: పి. జయరాం | సంపుటి: 1 | సంచిక:254 | పేజీలు: 8 | వెల: రూ.5/-

హైదరాబాద్‌లో లేడీ కిలాడి

హైదరాబాద్ నగరంలో వరుస దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు సవాల్ విసిరిన 25 ఏళ్ల యువతిని ఉప్పల్ జోన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆన్‌లైన్ వీడియోలు చూసి దొంగతనం చేసే పద్ధతులు నేర్చుకుని, తనను ఎవరూ గుర్తుపట్టకుండా బురఖా ధరించి నేరాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. నిందితురాలి నుంచి సుమారు రూ. 70 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలు, నగదు స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల కథనం ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన పాగ జయ (25) ఆర్థిక ఇబ్బందుల కారణంగా బీటెక్ మొదటి సంవత్సరంలోనే చదువు ఆపేసింది. 2023లో హైదరాబాద్‌కు వచ్చి, 2024లో వివాహం చేసుకుని న్యూ భరత్ నగర్ కాలనీలో నివసిస్తోంది. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో దొంగతనాలను ఎంచుకుంది. ఇందుకోసం ఆన్‌లైన్ వీడియోల ద్వారా తాళాలు పగలగొట్టే పద్ధతులను నేర్చుకుంది.

ముఖ్యమంత్రికి హాలిడే ఇద్దాం!

- ఎల్ ని వో పేరు చెప్పి తప్పించుకుంటున్న కాంగ్రెస్
- కేసీఆర్ వస్తాడు... రైతులకి భరోసా కల్పిస్తాడు
- సిసిఐ ని తుక్కు కింద అమ్ముతున్న బీజేపీ నాయకులు
- ఆదిలాబాద్ రైతు గర్జన సభ లో కేటీఆర్

బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్

ఆదిలాబాద్, నవంబరు 1సామాన్యుడి అస్త్రం

కాంగ్రెస్ ప్రభుత్వంలో కరెంట్, క్రాఫ్, కార్ఖానాలు అన్నింటికీ హాలిడేని ప్రకటించిన ముఖ్యమంత్రికి హాలిడే ఇద్దామని బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. యాసంగిలో పంటలు వేయొద్దంటూ రైతులను సెల్ఫ్ డిక్లరేషన్ అడిగి.. వారిని మరణ శాసనం రాసుకోండంటూ ఆదేశించిన రాక్షసుడు రేవంత్‌రెడ్డి అని విరుచుకుపడ్డారు. ఆదివారం ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో నిర్వహించిన రైతు గర్జన సభకు హాజరై ఆయన మాట్లాడారు. వరంగల్ రైతు డిక్లరేషన్‌లోని 34 హామీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. ఆనాడు రాహుల్ గాంధీ, సీఎం మాట్లాడిన మాటల వీడియోలను సభా వేదికపై ప్రదర్శించారు. మూడు సార్లు రైతు బంధును ఎగ్గొట్టిన దుర్మార్గుడు సీఎం అని దుయ్యబట్టారు. ప్రీమియం కట్టకపోవడంతోనే రైతు బీమా పథకం ఆగిందని.. అప్పట్నుంచీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలోనే 108 మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని చెప్పారు.





20కోట్ల ఓట్లు తొలగించే కుట్ర

- ఇప్పటికే 13.50 కోట్ల ఓటర్ల పేర్లు తీసేశారు
- పేదలు, దళితులు, ఆదివాసీలు, మహిళలపై మోదీ కక్ష
- ఆయనను గద్దె కూలక తప్పదు: సీఎం రేవంత్‌రెడ్డి

ఢిల్లీలో 'ఓట్ బచావో.. దేశ్ బచావో' ర్యాలీకి హాజరు

న్యూఢిల్లీ, నవంబర్ 1సామాన్యుడి అస్త్రం

కులాలు, మతాల పేరుతో ప్రజలను విభజించి మొదటి రెండుసార్లు మోదీ అధికారంలోకి వచ్చారని.. 2024 ఎన్నికల్లో 400 సీట్లు దాటితే రాజ్యాంగాన్ని మార్చేసి రిజర్వేషన్లు రద్దు చేయాలని భావించారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. 'బీజేపీకి 400 సీట్లు దాటితే రాజ్యాంగం ద్వారా వచ్చిన ఓటు హక్కును తొలగిస్తారని తెలుసుకున్న ప్రజలు ఆ సంఖ్యను ఇవ్వలేదు. దీంతో పేదలు, దళితులు, గిరిజనులు, మహిళలపై మోదీ కక్ష పెంచుకున్నారు.అందుకే ఓట్లను తొలగించేందుకు కుట్ర పన్నారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా 13.50 కోట్ల ఓటర్లను జాబితా నుంచి తీసేశారు.



కేంద్ర ఖజానాకు కాసుల వర్షం

- అక్టోబర్‌లో స్థూల జీఎస్టీ వసూళ్లు రూ.2.31 లక్షల కోట్లు
- గతేడాదితో పోలిస్తే వసూళ్లలో 22.9 శాతం వృద్ధి

న్యూఢిల్లీ,(సామాన్యుడి అస్త్రం

దేశంలో వస్తు, సేవల పన్ను (జీఎస్టీ) వసూళ్లు భారీగా పెరిగాయి. గతేడాది ఇదే నెలతో పోలిస్తే అక్టోబర్‌లో 22.9 శాతం వృద్ధి నమోదైంది. మొత్తం వసూళ్లు రూ.2.31 లక్షల కోట్లకు చేరాయి. దేశీయ ఆర్థిక కార్యకలాపాలు పుంజుకోవడంతో పాటు దిగుమతులపై పన్ను ఆదాయం పెరగడం ఇందుకు దోహదం చేసింది.

ఏపీలో ప్రశాంతంగా మున్సిపల్ పోలింగ్

- ఏపీలో 92 పురపాలక సంస్థలకు ప్రశాంతంగా పోలింగ్
- ఉదయం 11 గంటల సమయానికి రాష్ట్రవ్యాప్తంగా 22.08 శాతం ఓటింగ్ నమోదు

అమరావతి,(సామాన్యుడి అస్త్రం)

ఏపీలో 92 పురపాలక, నగరపాలక సంస్థలకు జరుగుతున్న ఎన్నికల పోలింగ్ ప్రశాంత వాతావరణంలో కొనసాగుతోంది. రాష్ట్రవ్యాప్తంగా ఉదయం 11 గంటల సమయానికి 22.08 శాతం ఓటింగ్ నమోదైనట్లు ఎన్నికల అధికారులు వెల్లడించారు. కొన్ని చిన్న పట్టణాల్లో ఓటర్లు భారీగా తరలివచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకుంటుండగా, ప్రధాన నగరాల్లో పోలింగ్ మందకొడిగా సాగుతోంది.రాష్ట్రంలోని 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 79 మున్సిపాలిటీలు, నగర పంచాయతీల పరిధిలో జరుగుతున్న ఈ ఎన్నికల్లో దాదాపు 99.36 లక్షల మంది ఓటర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు.



రాప్తాడు ఘటన

చిన్నారికి సర్జరీ.. విద్యార్థులకు కౌన్సెలింగ్..


అమరావతిసామాన్యుడి అస్త్రం)

అనంతపురం జిల్లా రాప్తాడు పాఠశాలలో జరిగిన ఉన్మాది దాడి ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం వేగంగా స్పందించింది. దాడిలో తీవ్రంగా గాయపడిన చిన్నారికి మెరుగైన వైద్యం అందించడంతో పాటు, ఇతర విద్యార్థుల్లో నెలకొన్న భయాందోళనలను తొలగించేందుకు విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ప్రత్యేక చర్యలు చేపట్టారు.



ముంచుకొస్తున్న 'మురసు' తుపాను

- బంగాళాఖాతంలో తీవ్ర వాయుగుండం మరింత బలపడి తుపానుగా రూపాంతరం
- నేడు తీవ్ర తుపానుగా మారే అవకాశం




అమరావతిసామాన్యుడి అస్త్రం

బంగాళాఖాతంలో ఏర్పడిన తీవ్ర వాయుగుండం మరింత బలపడి తుపానుగా మారింది. దీనికి 'మురసు' అని నామకరణం చేయడం తెలిసిందే. ప్రస్తుతం ఇది ఆంధ్రప్రదేశ్ తీరం వైపు వేగంగా దూసుకొస్తుండటంతో, దక్షిణ కోస్తాంధ్ర, ఉత్తర తమిళనాడు తీర ప్రాంతాలకు వాతావరణ శాఖ తుపాను హెచ్చరికలు జారీ చేసింది.

సన్నబియ్యం ధరలకు కళ్లెం

తెలంగాణలో గరిష్ఠ ధరలను ఖరారు చేసిన ప్రభుత్వం

- తెలంగాణలో సన్న బియ్యం ధరల నియంత్రణకు చర్యలు
- రకాలను బట్టి గరిష్ఠ చిల్లర ధరలను ఖరారు చేసిన ప్రభుత్వం
- నిర్ణీత ధరల కంటే ఎక్కువకు అమ్మితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక




హైదరాబాద్,సామాన్యుడి అస్త్రం

తెలంగాణలో సన్న బియ్యం ధరల పెరుగుదలకు రాష్ట్ర ప్రభుత్వం అడుకట్ట వేసింది. మిల్లర్లు, వ్యాపారులు కృత్రిమ కొరత సృష్టించి, అక్రమ నిల్వల ద్వారా ధరలను పెంచుతున్నారన్న ఆరోపణల నేపథ్యంలో పౌరసరఫరాల శాఖ రంగంలోకి దిగింది. వినియోగదారులపై అదనపు భారం పడకుండా వివిధ రకాల సన్న బియ్యంపై గరిష్ఠ చిల్లర ధరలను ఖరారు చేస్తూ నిర్ణయం తీసుకుంది.శనివారం మిల్లర్లు, వ్యాపారులతో నిర్వహించిన ఉన్నత స్థాయి సమావేశంలో ఈ ధరలను ఖరారు చేశారు. తాజా నిర్ణయం ప్రకారం.. బీపీటీ, కేఎన్ఎం రకం బియ్యం కిలోకు గరిష్ఠంగా రూ.66, తెలంగాణ సోనా, ఆర్ఎన్ఆర్ రకం రూ.74, అలాగే హెచ్ఎంటీ, జేఎస్ఆర్ రకాలను రూ.79 మించి విక్రయించకూడదు. ప్రభుత్వం నిర్ణయించిన ఈ ధరల పట్టికను ప్రతి దుకాణంలోనూ వినియోగదారులకు కనిపించేలా తప్పనిసరిగా ప్రదర్శించాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసింది.

ఏపీ తీరానికి రెడ్ అలర్ట్

- నేటి అర్ధరాత్రి ఒంగోలు వద్ద తీరం దాటే అవకాశం
- గంటకు 120 కిలోమీటర్ల వేగంతో గాలులు వీచే సూచన



హైదరాబాద్‌లో అండాల దందా గుట్టురట్టు

హైదరాబాద్‌లో అంతర్రాష్ట్ర అండాల సేకరణ రాకెట్ బట్టబయలు

హైదరాబాద్‌సామాన్యుడి అస్త్రం

హైదరాబాద్ నగరంలో భారీ ఎత్తున సాగుతున్న అంతర్రాష్ట్ర అండాల అక్రమ సేకరణ రాకెట్‌ను పోలీసులు ఛేదించారు. పేద మహిళలను లక్ష్యంగా చేసుకుని, వారి నుంచి అండాలను సేకరించి ఐవీఎఫ్, ఫెర్టిలిటీ సెంటర్లకు అమ్ముకుంటున్న ముఠాను అరెస్ట్ చేశారు. ఈ ఆపరేషన్‌లో భాగంగా వివిధ రాష్ట్రాలకు చెందిన 43 మంది మహిళలకు విముక్తి కల్పించారు. ముఠాకు చెందిన 9 మందిని అదుపులోకి తీసుకున్నారు.



మూడేళ్లు గడుస్తున్నా పనులు ముందుకు కదలడంలేదు

- పాలమూరు సాగునీటి ప్రాజెక్టుల పనులు ఎక్కడివక్కడే ఉన్నాయన్న డీకే అరుణ

పరిహారం ఇవ్వకుండా ఇళ్లు ఖాళీ చేయించడంపై సీఎంకు ప్రశ్న

హైదరాబాద్‌సామాన్యుడి అస్త్రం

తెలంగాణ ప్రభుత్వంపై, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీజేపీ ఎంపీ డీకే అరుణ తీవ్ర విమర్శలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు గడుస్తున్నా పాలమూరు జిల్లాలో సాగునీటి ప్రాజెక్టుల పనులు ఎక్కడివక్కడే నిలిచిపోయాయని ఆమె ఆరోపించారు.



పులివెందుల మున్సిపల్ ఎన్నికల్లో ఉద్రిక్తతలు

- ఓటు వేయనన్న జగన్
- తాను ఓటు వేస్తే అంతా సజావుగా సాగుతోందనుకుంటారని వెల్లడి

అమరావతి,సామాన్యుడి అస్త్రం

కడప జిల్లా పులివెందులలో ఆదివారం జరిగిన పట్టణ స్థానిక సంస్థల ఎన్నికల్లో అనూహ్య పరిణామాలు చోటుచేసుకున్నాయి. వైసీపీ అధినేత జగన్ తన ఓటు హక్కును వినియోగించుకోకుండానే వెనుదిరిగారు. పులివెందులలో ఎన్నికల ప్రక్రియ అప్రజాస్వామికంగా మారిందని, అధికార టీడీపీ నేతలు యథేచ్ఛగా రిగ్గింగ్, దౌర్జన్యాలకు పాల్పడ్డారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు.



ముఖ్యమంత్రికి హాలిడే ఇద్దాం!

మొదటి పేజి తరువాయి

రాష్ట్రంలో విద్యుత్తు వ్యవస్థను సర్వనాశనం చేశారని.. లాభాల్లో ఉన్న సింగరేణిని బొగ్గు కుంభకోణంతో దివాలా తీసే విధంగా కాంగ్రెస్ వ్యవహరించిందన్నారు. 'దేశానికి అన్నం పెట్టిన తెలంగాణకు ఇప్పుడెందుకు కరువు వచ్చింది. ఇది ముమ్మాటికీ కాంగ్రెస్ తెచ్చిన కరువే. ఈ యేడు గోదావరి నదిలోకి 750 టీఎంసీల వరద నీరు వచ్చినా ఉపయోగించుకోలేని అసమర్థుడు రేవంత్.. జూన్ 19న బీఆర్ఎస్ బృందం కాళేశ్వరం ప్రాజెక్టును సందర్శించి లక్ష క్యూసెక్కుల వరద నీరు సముద్రంలోకి వెళ్తున్నాయని చెప్పినా కాంగ్రెస్ సర్కారు పట్టించుకోలేదు. కరెంటు కోతలతో మోటార్లు, స్టార్టర్‌లు, ట్రాన్స్‌ఫార్మర్లు కాలిపోతున్నాయి. మొగోడు, మొనగాడు అని చెప్పుకునే రేవంత్ రెడ్డి ఏపీకి అక్రమంగా నీళ్లు వెళ్తుంటే ఎందుకు



అడ్డుకోవట్లేదు. చంద్రబాబు తన నియోజకవర్గమైన కుప్పంకు నీరు తీసుకెళ్లాడు. తుమ్మిడిహెట్టి ప్రాజెక్ట్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం కట్టదు.. ఇదంతా ఉత్త డ్రామానే. ఎగురుకుంటూ మహారాష్ట్రకు పోయిన సీఎం సాధించిందేమీ లేదు' అంటూ ధ్వజమెత్తారు.

ఢిల్లీ ఖాతాలో నెలనెలా ఈఎంఐ..

రైతుబంధు ఆగి పోయింది. రాహుల్ గాంధీ బంధు మాత్రం కొనసాగుతూనే ఉందని కేటీఆర్ మండిపడ్డారు. సీఎం ఢిల్లీ ఖాతాలో ఈఎంఐ వేస్తున్నాడని.. నెలనెలా ఢిల్లీకి డబ్బు మూటల సంచులు పంపి తన పదవిని రెన్యువల్ చేసుకుంటున్నాడని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా 21 లక్షల మంది కౌలు రైతులకు ప్రేమలేఖలు రాసిన రేవంత్.. వారిని నిండా ముంచేశారన్నారు. ఆదిలాబాద్ ఎంపీ, ఎమ్మెల్యే ఇద్దరూ బీజేపీకి చెందిన వారే కదా.. మరి ఎందుకు రేవంత్ రెడ్డిని ప్రశ్నించడం లేదని నిలదీశారు. కాంగ్రెస్, బీజేపీ మోసగాళ్లను నమ్మి తెలంగాణ ప్రజలు గోస పడుతున్నారని.. ఈ రెండు పార్టీలు దొందూ దొందేనని ఎద్దేవా చేశారు. గత 13 ఏళ్లలో ప్రధాని మోదీ తెలంగాణకు చేసింది ఏమీ లేదని విమర్శించారు.

20కోట్ల ఓట్లు తొలగించే కుట్ర



మొదటి పేజి తరువాయి

ఆదివారం ఇండీ కూటమి ఆధ్వర్యంలో ఢిల్లీలోని రామ్‌లీలా మైదాన్‌లో చేపట్టిన 'ఓటు బచావో... దేశ్ బచావో' ర్యాలీలో సీఎం రేవంత్‌రెడ్డి పాల్గొన్నారు. ఆ సభకు ముందుగా ఆయన ఢిల్లీలోని తెలంగాణ భవన్‌కు చేరుకున్నారు. రాష్ట్రం నుంచి తరలివచ్చిన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తెలంగాణ భవన్‌లో ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు.

తెలంగాణ బలం ముందు తలవంచిన మోదీ

భారతదేశంలోని ప్రతి పౌరుడికి అంబేద్కర్ ఓటు హక్కు కల్పించారని, కానీ ఆ ఓటు హక్కును తొలగించేందుకు సీఈసీ జ్ఞానేశ్‌కుమార్‌ను అడ్డుపెట్టుకొని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రయత్నిస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. మొత్తం ఓటర్లలో 15 నుంచి 20 శాతం మంది పేర్లు తొలగించేందుకు కుట్ర పన్నుతున్నారని ఆరోపించారు.ప్రయోగాత్మకంగా ఇప్పటికే బీహార్, మహారాష్ట్ర, పశ్చిమబెంగాల్‌లో ఓట్ల తొలగింపు ద్వారా బీజేపీ అధికారంలోకి వచ్చేలా చేసుకున్నారని, ఢిల్లీలోనూ మరోసారి అలానే అధికారంలోకి రావాలని కుట్ర పన్నుతున్నారని దుయ్యబట్టారు. ఈ కుట్రను ఎదుర్కొనేందుకు పోరాటం చేయాలని రాహుల్ గాంధీ నిర్ణయించారని తెలిపారు.రామ్‌లీలా మైదాన్ సభకు తెలంగాణ నుంచి 15 వేల మంది వచ్చేలా పీసీసీ ఆధ్వర్యంలో రైళ్లు ఏర్పాటు చేస్తే, ఆఖరి నిమిషం వరకు నమ్మించి చివర్లో రైళ్లు రద్దు చేసి కార్యకర్తలను రాకుండా అడ్డుకున్నారని ఆయన మండిపడ్డారు. రైళ్లు ఇవ్వకపోయినా కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు వేలాదిగా ఢిల్లీ వచ్చారని.. కార్యకర్తల సంకల్పాన్ని నరేంద్ర మోదీ, అమిత్ షా, జ్ఞానేశ్‌కుమార్ అడ్డుకోలేకపోయారని అన్నారు. తెలంగాణ బలం ముందు, తెలంగాణ గళం ముందు మోదీ, అమిత్ షా, జ్ఞానేశ్‌కుమార్ తలవంచక తప్పలేదని ఆయన వ్యాఖ్యానించారు.

నాటి వానర సైన్యంలా..!


నాడు రావణుడిని ఓడించేందుకు రాముడికి వానర సేన తోడ్పడినట్లు.. నేడు నరేంద్ర మోదీని ఓడించేందుకు కాంగ్రెస్ వానర సైన్యం పోరాడుతున్నదని, ఇందులో విజయం సాధించే వరకు విశ్రమించబోమని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. రామ్‌లీలా మైదాన్‌లో కాంగ్రెస్ కార్యకర్తల దీక్షతో నరేంద్ర మోదీ గద్దె కూలక తప్పదని హెచ్చరించారు.తెలంగాణభవన్‌లో మాట్లాడిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి.. ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసానికి చేరుకున్నారు. అక్కడి నుంచి ఖర్గే, సోనియా గాంధీ, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ తదితరులతో కలిసి ఓపెన్ టాప్ జీపులో రామ్‌లీలా మైదాన్‌కు వెళ్లారు.

తీవ్ర తుపానుగా మురసు.. ఏపీ తీరానికి రెడ్ అలర్ట్

మొదటి పేజి తరువాయి

- నెల్లూరు, ప్రకాశం సహా 5 జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ
- తీరంలో ఒకటిన్నర మీటరు ఎత్తున అలలు ఎగిసిపడే ప్రమాదం

పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో కేంద్రీకృతమైన 'మురసు' తుపాను, తీవ్ర తుపానుగా బలపడింది. ఇది నేటి అర్ధరాత్రి నుంచి రేపు (3వ తేదీ) తెల్లవారుజాము లోపు నెల్లూరు – నర్సాపురం మధ్య, ప్రధానంగా ఒంగోలు సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ వెల్లడించింది.సోమవారం ఉదయం నాటికి ఈ తుపాను ఒంగోలుకు 330 కి.మీ, నెల్లూరుకు 290



కి.మీ దూరంలో కేంద్రీకృతమై ఉందని ఏపీఎస్‌డీఎంఏ మేనేజింగ్ డైరెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. తీరం దాటే సమయంలో గంటకు 100 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో పెనుగాలులు వీస్తాయని, ఇవి గరిష్ఠంగా 120 కిలోమీటర్ల వేగాన్ని కూడా అందుకోవచ్చని అధికారులు అంచనా వేస్తున్నారు.తుపాను ప్రభావంతో దక్షిణ కోస్తా ఆంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ నేపథ్యంలో నెల్లూరు, ప్రకాశం, గుంటూరు, బాపట్ల, కృష్ణా జిల్లాలకు రెడ్ అలర్ట్ జారీ చేశారు. ముఖ్యంగా బాపట్ల, కృష్ణా, ప్రకాశం జిల్లాల తీర ప్రాంతాల్లో 1.0 నుంచి 1.5 మీటర్ల ఎత్తున సముద్రపు అలలు (స్టార్మ్ సర్జ్) ఎగిసిపడే ప్రమాదం ఉందని ఏపీఎస్‌డీఎంఏ తెలిపింది.ప్రజలు అత్యంత అప్రమత్తంగా ఉండాలని, మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లకూడదని అధికారులు స్పష్టం చేశారు. లోతట్టు ప్రాంతాల ప్రజలు అవసరమైతే సురక్షిత ప్రాంతాలకు తరలివెళ్లేందుకు సిద్ధంగా ఉండాలని సూచించారు.

హైదరాబాద్‌లో అండాల దందా గుట్టురట్టు..

మొదటి పేజి తరువాయి

- ప్రధాన నిర్వాహకులతో సహా మొత్తం 9 మందిని అరెస్ట్ చేసిన పోలీసులు
- ఐవీఎఫ్, ఫెర్టిలిటీ సెంటర్లతో సంబంధాలపై లోతుగా దర్యాప్తు
- నకిలీ ఆధార్ కార్డులు, పత్రాలు సృష్టించి మోసాలకు పాల్పడినట్లు అనుమానం

బేగంపేట్, సరూర్‌నగర్ పోలీసులు, మల్కాజ్‌గిరి స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ సంయుక్తంగా ఈ దాడులు నిర్వహించారు. ప్రకాశ్ నగర్, బేగంపేట్, ఎర్రగడ్డ, సరూర్‌నగర్, గోపాలపురం ప్రాంతాల్లోని పలు చోట్ల ఏకకాలంలో సోదాలు చేపట్టారు. పశ్చిమ బెంగాల్, ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాల నుంచి పేద మహిళలను ఏజెంట్లు లక్ష్యంగా చేసుకుంటున్నట్లు పోలీసుల విచారణలో తేలింది. ఒక్కో అండం సేకరణకు రూ.20,000 నుంచి రూ.30,000 వరకు ఇస్తామని ఆశ చూపి వారిని హైదరాబాద్‌కు రప్పిస్తున్నారు. ఇక్కడ అద్దె ఇళ్లలో ఉంచి, ఫెర్టిలిటీ సెంటర్లకు అనుసంధానం చేస్తున్నారు. అండాల సేకరణ కోసం మహిళలకు బలవంతంగా హార్మోన్ల ఇంజెక్షన్లు,




మందులు ఇస్తున్నట్లు బాధితులు పోలీసులకు తెలిపారు.దాడుల సమయంలో పోలీసులు హార్మోన్ల ఇంజెక్షన్లు, సిరంజిలు, మాత్రలతో పాటు కీలకమైన పత్రాలు, మొబైల్ ఫోన్లను స్వాధీనం చేసుకున్నారు. ఈ రాకెట్ ప్రధాన నిర్వాహకుడిగా అమిత్ శర్మ (44), మహిళలను రిక్రూట్ చేసే సహ నిర్వాహకురాలిగా నిక్కత్ పర్వీన్ (31)తో పాటు ఏజెంట్లు, ఏఆర్‌టీ బ్యాంక్ మేనేజర్ సహా మొత్తం తొమ్మిది మందిని అరెస్ట్ చేశారు. ప్రధాన నిందితుడు అమిత్ శర్మ ప్రకాశ్ నగర్‌లో రూ.50,000 అద్దె చెల్లిస్తూ రెండేళ్లుగా ఈ కార్యకలాపాలు సాగిస్తున్నట్లు గుర్తించారు.మహిళల పేరుతో నకిలీ ఆధార్ కార్డులు, అఫిడవిట్లు, అంగీకార పత్రాలు సృష్టించి ఈ దందా నడుపుతున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. ఈ రాకెట్ వెనుక ఉన్న ఐవీఎఫ్ సెంటర్లు, ఏఆర్‌టీ బ్యాంకుల పాత్రపై కూడా లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. ఈ ఘటనపై బేగంపేట్, సరూర్‌నగర్ పోలీస్ స్టేషన్లలో మొత్తం మూడు కేసులు నమోదు చేశారు. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్), అసిస్టెడ్ రిప్రొడక్టివ్ టెక్నాలజీ (ఏఆర్‌టీ) రెగ్యులేషన్ యాక్ట్ కింద కేసులు నమోదు చేసి విచారణ కొనసాగిస్తున్నారు.

సన్నబియ్యం ధరలకు కళ్లెం..

మొదటి పేజి తరువాయి

ఇటీవల మార్కెట్‌లో నాణ్యమైన సన్నబియ్యం కిలో రూ.75 నుంచి రూ.95 వరకు విక్రయిస్తున్న నేపథ్యంలో, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు అధికారులు తనిఖీలు ముమ్మరం చేశారు. శనివారం హైదరాబాద్‌లోని కూకట్‌పల్లి పరిధిలో నిర్వహించిన తనిఖీల్లో తూకంలో తేడాలు, ఎంఆర్‌పీ స్టిక్కర్ల ట్యాంపరింగ్ వంటి ఉల్లంఘనలపై ఆరు కేసులు నమోదు చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై ఐపీసీ సెక్షన్ 420తో పాటు నిత్యావసర వస్తువుల చట్టం కింద కఠిన చర్యలు తీసుకుంటామని అధికారులు హెచ్చరించారు.

మూడేళ్లు గడుస్తున్నా పనులు ముందుకు కదలడంలేదు



మొదటి పేజి తరువాయి

పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు నెట్టెంపాడు, కల్వకుర్తి, గట్టు లిఫ్ట్ ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని డీకే అరుణ డిమాండ్ చేశారు. ఆర్డీఎస్ సమస్యను పరిష్కరించి రైతులకు సాగునీరు అందించడంలో ప్రభుత్వం విఫలమైందని విమర్శించారు. అభివృద్ధి పనుల కోసం ప్రభుత్వ భూములను విక్రయించడమేంటని ఆమె మండిపడ్డారు.కొడంగల్‌లో రోడ్డు విస్తరణ పనుల కోసం ఇళ్లు కోల్పోతున్న బాధితులకు ముందుగా నష్టపరిహారం చెల్లించాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు. పరిహారం ఇవ్వకుండా వారిని ఎలా ఖాళీ చేయిస్తారని ముఖ్యమంత్రిని ఆమె నేరుగా ప్రశ్నించారు. కొడంగల్ నియోజకవర్గంలో కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా రోడ్లు, డ్రైనేజీ పనులకు నిధులు మంజూరైన విషయాన్ని ఆమె గుర్తుచేశారు. ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారం, సాగునీటి ప్రాజెక్టుల పూర్తిపై తక్షణమే దృష్టి సారించాలని సూచించారు.

ఏపీలో ప్రశాంతంగా మున్సిపల్ పోలింగ్



మొదటి పేజి తరువాయి

- జమ్మలమడుగు, కుప్పం, కనిగిరి వంటి పట్టణాల్లో భారీగా పోలింగ్ శాతం
- గుంటూరు, అనంతపురం కార్పొరేషన్లలో మందకొడిగా ఓటింగ్
- మంగళవారం ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు చేసిన అధికారులు

ముఖ్యంగా చిన్న పట్టణాల్లో ఓటింగ్ శాతం ఆశాజనకంగా ఉంది. వైఎస్ఆర్ కడప జిల్లాలోని జమ్మలమడుగులో ఉదయం 11 గంటలకే ఏకంగా 60.92 శాతం పోలింగ్ నమోదై అందరి దృష్టిని ఆకర్షించింది. అదేవిధంగా కుప్పంలో 44.30 శాతం, కనిగిరిలో 43.06 శాతం చొప్పున ఓటింగ్ నమోదైంది. పులివెందులలో 34 శాతం, రాయదుర్గ్‌లో 38.79 శాతం, కాకినాడ జిల్లాలోని కొన్ని ప్రాంతాల్లో సగటున 32 శాతం పోలింగ్ జరిగినట్లు అధికారులు తెలిపారు. ఈ ప్రాంతాల్లోని పోలింగ్ కేంద్రాల వద్ద ఓటర్లు ఉదయం నుంచే బారులు తీరారు.అయితే, దీనికి భిన్నంగా ప్రధాన నగరాల్లో ఓటింగ్ సరళి నెమ్మదిగా ఉంది. గుంటూరు కార్పొరేషన్‌లో 11 గంటల వరకు కేవలం 17.82 శాతం పోలింగ్ నమోదు కాగా, అనంతపురం నగరంలో 16.30 శాతంతో ఇంకా తక్కువగా నమోదైంది. నగర ప్రాంతాల్లో ఓటర్లు మధ్యాహ్నం తర్వాత పోలింగ్ కేంద్రాలకు వస్తారని అధికారులు అంచనా వేస్తున్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగా కొనసాగుతోందని, ఓట్ల లెక్కింపు ప్రక్రియను మంగళవారం చేపట్టనున్నామని అధికారులు తెలిపారు.

రాప్తాడు ఘటన

మొదటి పేజి తరువాయి

"వైద్యులు రక్తస్రావాన్ని అదుపులోకి తీసుకువచ్చారు. ప్రస్తుతం ఆర్థోపెడిక్ శస్త్రచికిత్స కొనసాగుతోంది. అనంతరం గాయాలకు ప్లాస్టిక్ సర్జరీ ద్వారా చికిత్స అందిస్తారు. చిన్నారి ఆరోగ్యం ప్రస్తుతం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు. చిన్నారి త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నాను" అని లోకేశ్ పేర్కొన్నారు. ప్రాణాలు కాపాడేందుకు శ్రమిస్తున్న వైద్య బృందానికి ఆయన అభినందనలు తెలిపారుమరోవైపు, ఈ ఘటనతో తీవ్ర భయాందోళనకు గురైన తోటి విద్యార్థుల్లో మానసిక ధైర్యం నింపేందుకు లోకేశ్ ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఇందుకోసం 20 మంది కౌన్సెలర్లతో ఒక ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేశారు. ఈ బృందం, ఘటన జరిగిన పదో తరగతి 'ఏ' సెక్షన్‌లోని 32 మంది విద్యార్థుల ఇళ్లకు వెళ్లి వారితో, వారి తల్లిదండ్రులతో మాట్లాడుతోంది.

అవయవదానంతో ఆరుగురికి పునర్జన్మ ఇచ్చిన 13 ఏళ్ల రోహిత!

- కన్నబిడ్డను కోల్పోయిన దుఃఖంలోనూ గొప్ప నిర్ణయం తీసుకున్న తండ్రి నారాయణరావు..
- చిన్నారి త్యాగానికి సీపీ సజ్జనార్ ప్రశంసలు
- బాలానగర్‌లో లారీ ఢీకొన్న ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన తొమ్మిదో తరగతి విద్యార్థిని
- బ్రెయిన్ డెడ్ కావడంతో రెండు కిడ్నీలు, కాలేయం, కార్నియాల దానానికి కుటుంబం అంగీకారం
- ఆరుగురి జీవితాల్లో కొత్త వెలుగులు నింపిన రోహిత కుటుంబం.. సమాజానికి ఆదర్శమన్న సజ్జనార్

సామాన్యుడి అస్త్రం / హైదరాబాద్ బ్యూరో :


బడికి వెళ్లి చదువుకోవాల్సిన వయసు.. ఎన్నో కలలు కంటూ భవిష్యత్తు గురించి ఆలోచించాల్సిన సమయం. కానీ విధి ఆ చిన్నారి జీవితాన్ని అర్ధాంతరంగా ముగించింది. రోడ్డు ప్రమాదం 13 ఏళ్ల బాలికను తల్లిదండ్రులకు దూరం చేసింది. కన్నబిడ్డను కోల్పోయిన బాధను దిగమింగుకుంటూనే ఆ కుటుంబం తీసుకున్న నిర్ణయం మాత్రం ఆరుగురి జీవితాల్లో కొత్త ఆశలు చిగురించేలా చేసింది. హైదరాబాద్‌లోని బాలానగర్ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బ్రెయిన్ డెడ్ అయిన గూడ రోహిత అవయవదానం ఇప్పుడు మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది.

గుడికి వెళ్లి వస్తుండగా మృత్యువు రూపంలో లారీ

ఆంధ్రప్రదేశ్‌లోని శ్రీకాకుళం జిల్లా నందిగాం మండలం పెద్దలక్ష్మీపురానికి చెందిన గూడ నారాయణరావు కుమార్తె రోహిత (13) కూకట్‌పల్లిలోని ప్రభుత్వ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో తొమ్మిదో తరగతి చదువుతోంది. అక్టోబర్ 20న కుటుంబ సభ్యులతో కలిసి ఆటోలో గుడికి వెళ్లి తిరిగి వస్తుండగా బాలానగర్ ఫ్లైఓవర్ సమీపంలో వెనుక నుంచి వచ్చిన లారీ ఆటోను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రోహిత తీవ్రంగా గాయపడింది. కుటుంబ సభ్యులు ఆమెను చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. అయితే పరిస్థితి విషమించడంతో అక్టోబర్ 30న వైద్యులు రోహితను బ్రెయిన్ డెడ్‌గా నిర్ధారించారు. అప్పటివరకు కూతురు కోలుకుంటుందని ఆశించిన కుటుంబానికి ఈ వార్త తీరని విషాదాన్ని మిగిల్చింది.

కన్నీళ్ల మధ్య తండ్రి తీసుకున్న గొప్ప నిర్ణయం

కన్నబిడ్డ ఇక తిరిగిరాదని తెలిసిన ఆ తండ్రి బాధను మాటల్లో చెప్పలేం. తన కళ్లముందే పెరిగిన కూతురిని కోల్పోవడం ఒకవైపు.. ఆమె జ్ఞాపకాలతో మిగిలిన జీవితాన్ని గడపాల్సిన పరిస్థితి మరోవైపు. అయినా



నారాయణరావు తన కుటుంబ విషాదం మధ్య ఇతరుల బాధను కూడా ఆలోచించారు. తన కుమార్తె అవయవాల ద్వారా మరికొందరికి జీవించే అవకాశం లభిస్తుందన్న ఉద్దేశంతో అవయవదానానికి అంగీకరించారు. ఈ నిర్ణయంతో రోహిత రెండు కిడ్నీలు, రెండు భాగాలుగా విభజించిన కాలేయం, రెండు కార్నియాలను ఆరుగురు రోగులకు అమర్చినట్లు సమాచారం. ప్రాణాపాయంలో ఉన్నవారికి, చూపు అవసరమైనవారికి ఆమె అవయవదానం కొత్త ఆశను కల్పించింది.

చిన్నారి రోహిత త్యాగం స్ఫూర్తిదాయకం: సీపీ సజ్జనార్

ఈ ఘటనపై హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ స్పందించారు. కన్నకూతురిని కోల్పోయిన తీవ్ర విషాదంలోనూ అవయవదానానికి ముందుకొచ్చిన తండ్రి నారాయణరావు ఔదార్యాన్ని ప్రశంసించారు. రోహిత తనువు చాలించినా ఆరుగురికి కొత్త జీవితం అందించేలా ఆమె కుటుంబం తీసుకున్న నిర్ణయం సమాజానికి గొప్ప సందేశమని పేర్కొన్నారు. చిన్నారి రోహిత త్యాగం స్ఫూర్తిదాయకమని, ఆమె కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు అక్టోబర్ 31న సామాజిక మాధ్యమం ద్వారా వెల్లడించారు.

రోహిత కథ చెప్పేది ఒక్కటే.. అవయవదానంతో ఆశను పంచవచ్చు

రోహిత ఘటన మరోసారి అవయవదానం ప్రాధాన్యాన్ని గుర్తుచేసింది. బ్రెయిన్ డెడ్‌గా వైద్యులు నిర్ధారించిన సందర్భాల్లో, వైద్యపరంగా అనుకూలత ఉంటే అవయవదానం ద్వారా ఇతర రోగులకు జీవించే అవకాశం కల్పించవచ్చు. ఇందుకు కుటుంబ సభ్యుల అవగాహన, అంగీకారం, వైద్య బృందాల సమన్వయం ఎంతో కీలకం.రోహిత కుటుంబం తమ వ్యక్తిగత విషాదాన్ని పక్కనపెట్టి తీసుకున్న నిర్ణయం సమాజానికి ఆలోచన కలిగిస్తోంది. కూతురిని తిరిగి పొందలేని ఆ తండ్రి, తన బిడ్డ అవయవాల ద్వారా మరికొందరి కుటుంబాల్లో ఆశలు నిలిచేలా చేశారు.
రోహిత తిరిగిరాదు.. ఆమెను కోల్పోయిన కుటుంబానికి ఆ లోటు ఎప్పటికీ తీరదు. కానీ ఆ చిన్నారి పేరును ఆరుగురు జీవితాల్లో వెలుగులు నింపిన అవయవదానం చిరస్థాయిగా గుర్తుండేలా చేసింది.

ప్రధాని మోదీని రావణుడితో పోల్చిన సీఎం రేవంత్ రెడ్డి



- ఢిల్లీలో ఇండియా కూటమి నిరసన
- మోదీపై రేవంత్ రెడ్డి విమర్శలు
- తెలంగాణ కాంగ్రెస్ కార్యకర్తలను వానరసేనగా అభివర్ణించిన సీఎం
- ఓట్ల తొలగింపు ద్వారా బీజేపీ అధికారంలోకి రావాలని చూస్తోందని ఆరోపణ
- దేశవ్యాప్తంగా 13.5 కోట్ల ఓట్లను తొలగించారని వెల్లడి
- రేవంత్ వ్యాఖ్యలు అవమానకరం అంటూ బీజేపీ ఎదురుదాడి

హైదరాబాద్,నవంబర్1,

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మోదీని రావణుడితో పోల్చారు. ఢిల్లీలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో జరుగుతున్న 'ఛలో ఢిల్లీ' నిరసన ర్యాలీ సందర్భంగా ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. అదే సమయంలో, తెలంగాణ నుంచి ఢిల్లీ వచ్చిన కాంగ్రెస్ కార్యకర్తలను 'వానర సేన'గా అభివర్ణించారు.ఆదివారం న్యూఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రామాయణాన్ని ఉటంకించారు. "శ్రీలంకలో రావణుడిని ఓడించడానికి రాముడికి సహాయం చేయడానికి వానర సేన ఎలా తరలివెళ్లిందో, అదేవిధంగా రావణుడి లాంటి మోదీని ఓడించడానికి తెలంగాణ నుంచి మా వానర సేన ఢిల్లీకి వచ్చింది" అని ఆయన అన్నారు. కేంద్ర ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి తీవ్ర ఆరోపణలు చేశారు. స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ఐఆర్) పేరుతో ఓటర్ల జాబితా నుంచి పేదల ఓట్లను తొలగించి, బీజేపీ మళ్లీ అధికారంలోకి రావాలని కుట్ర చేస్తోందని ఆరోపించారు. ఇప్పటికే దేశవ్యాప్తంగా సుమారు 13.5 కోట్ల ఓట్లను తొలగించారని, ఈ సంఖ్య 20 కోట్లకు చేరే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా దళితులు, ఆదివాసీలు, మైనారిటీలు, మహిళల ఓట్లను లక్ష్యంగా చేసుకున్నారని ఆయన విమర్శించారు.కులం, మతం, భాష, ప్రాంతాల పేరుతో ప్రజలను విడదీసి మోదీ మూడోసారి అధికారం చేపట్టారని, ఈ వర్గాలపై ఆయన కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నారని రేవంత్ దుయ్యబట్టారు.కాగా, రేవంత్ రెడ్డి వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఆ వ్యాఖ్యలను 'అవమానకరమైనవి'గా ఖండించింది. ప్రజలను విభజించడం కాంగ్రెస్ డీఎన్ఏలోనే ఉందని, వారి చరిత్ర అంతా ఇదేనని ఆ పార్టీ ఎదురుదాడి చేసింది.

కేపీహెచ్‌బీలో అయ్యప్ప స్వాముల అన్నసమారాధన ప్రారంభం..

- స్వయంగా అన్నప్రసాదం వడ్డించిన ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్!
- జనవరి 1 వరకు కొనసాగనున్న అయ్యప్ప స్వాముల అన్నసమారాధన
- ముఖ్యఅతిథులుగా హాజరైన సినీ నటులు శ్రీకాంత్, ప్రభాకర్
- తొలిరోజు అన్నదానానికి సహకరించిన జనసేన నేత ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్

సామాన్యుడి అస్త్రం / కూకట్‌పల్లి:

అయ్యప్ప నామస్మరణతో కేపీహెచ్‌బీ కాలనీ ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. భక్తి, సేవాభావం కలగలిసిన వాతావరణంలో అయ్యప్ప స్వాముల అన్నసమారాధన కార్యక్రమం ఆదివారం ఘనంగా ప్రారంభమైంది. కేపీహెచ్‌బీ కాలనీ రోడ్ నంబర్ 2లో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జనసేన పార్టీ రాష్ట్ర జాయింట్ కమిటీ కన్వీనర్ ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్‌తో పాటు సినీ నటులు శ్రీకాంత్, ప్రభాకర్ ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. అయ్యప్ప స్వాముల నామస్మరణ మధ్య అన్నసమారాధనను ప్రారంభించారు.

స్వయంగా అన్నప్రసాదం వడ్డించిన ప్రేమ్‌కుమార్



కార్యక్రమం తొలిరోజు అన్నదానానికి ముమ్మారెడ్డి ప్రేమ్‌కుమార్ తనవంతు సహకారం అందించారు. అంతేకాకుండా స్వయంగా అయ్యప్ప మాలధారులకు అన్నప్రసాదం వడ్డించి సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అయ్యప్ప స్వాములకు సేవ చేయడం ఎంతో పవిత్రమైన బాధ్యతగా భావిస్తున్నట్లు తెలిపారు. అన్నదానం ఆకలి తీర్చడమే కాకుండా మనుషుల మధ్య ప్రేమాభిమానాలను, సేవాభావాన్ని పెంపొందిస్తుందని పేర్కొన్నారు. స్వాముల ఆశీస్సులతో ప్రతి ఒక్కరూ సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు.

రెండు నెలల పాటు అన్నసమారాధన

నవంబర్ 1న ప్రారంభమైన ఈ అన్నసమారాధన కార్యక్రమాన్ని 2027 జనవరి 1 వరకు నిరంతరాయంగా నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. అయ్యప్ప మాలధారులకు అన్నప్రసాదం అందించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు పేర్కొన్నారు. భక్తితో పాటు సేవకు ప్రాధాన్యమిస్తూ చేపట్టిన ఈ కార్యక్రమంలో స్థానికులు కూడా భాగస్వాములు కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో కొల్లా శంకర్, శ్రీనివాస గోవిందా, పాదం సూర్య, బండారి రమేష్, సుభాష్‌తో పాటు స్థానిక నాయకులు, అయ్యప్ప భక్తులు, పెద్ద సంఖ్యలో మాలధారులు పాల్గొన్నారు. అయ్యప్ప స్వాముల సేవలో భాగంగా నిర్వహించిన అన్నసమారాధనతో కేపీహెచ్‌బీ కాలనీలో భక్తి వాతావరణం నెలకొంది.

ఫోన్ ట్యాపింగ్ కేసులో బిగ్ ట్విస్ట్..



- హరీశ్‌ను ఏ1గా, మాజీ డీసీపీ రాధాకిషన్‌రావును ఏ2గా చేర్చిన పోలీసులు
- హైకోర్టు ఆదేశాలతో పంజాగుట్ట నుంచి సిద్దిపేటకు కేసు బదిలీ
- పాత ఎఫ్ఐఆర్ కంటే అదనంగా పలు సెక్షన్ల కింద కేసు నమోదు

హైదరాబాద్,నవంబర్1,

ఫోన్ ట్యాపింగ్ ఆరోపణల నేపథ్యంలో బీఆర్ఎస్ సీనియర్ నేత, సిద్దిపేట ఎమ్మెల్యే టి. హరీశ్‌రావుపై సిద్దిపేట పోలీసులు తాజాగా ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఈ కేసులో హరీశ్‌రావును మొదటి నిందితుడుగా (ఏ1), టాస్క్‌ఫోర్స్ మాజీ డీసీపీ రాధాకిషన్‌రావును రెండో నిందితుడిగా (ఏ2) చేర్చారు. హైకోర్టు ఆదేశాల మేరకు ఈ కేసును పంజాగుట్ట పోలీస్ స్టేషన్ నుంచి సిద్దిపేటకు బదిలీ చేసి, ఇక్కడ కొత్తగా ఎఫ్ఐఆర్ నమోదు చేయడం గమనార్హం.సిద్దిపేటకు చెందిన వ్యాపారవేత్త చక్రధర్ గౌడ్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా ఈ కేసు నమోదైంది. మరణించిన రైతుల కుటుంబాలకు తాను ఆర్థిక సాయం అందిస్తుండటంతో, తన పట్ల పెరుగుతున్న ప్రజాదరణను చూసి హరీశ్‌రావు కక్ష పెంచుకున్నారని చక్రధర్ గౌడ్ ఆరోపించారు. మాజీ డీసీపీ రాధాకిషన్‌రావు ద్వారా తనను బెదిరించి, అక్రమ కేసుల్లో ఇరికించేందుకు కుట్ర పన్నారని ఆయన తన ఫిర్యాదులో పేర్కొన్నారు. తనతో పాటు తన భార్య ఫోన్లను కూడా ట్యాప్ చేశారని, ఈ విషయాన్ని యాపిల్ సంస్థ పంపిన హెచ్చరిక సందేశాలు ద్వారా గుర్తించానని ఆయన వివరించారు.ఈ వ్యవహారంపై చక్రధర్ గౌడ్ తొలుత 2024 డిసెంబర్ 1న పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కేసు విచారణ క్రమంలో సుప్రీంకోర్టు వరకు వెళ్లగా, అనంతరం కేసును సిద్దిపేటకు బదిలీ చేసి కొత్త ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని హైకోర్టు ఆదేశాలు జారీ చేసింది.హైకోర్టు ఆదేశాల మేరకు సిద్దిపేట పోలీసులు పాత ఎఫ్ఐఆర్‌లోని అంశాలతో పాటు మరిన్ని అదనపు సెక్షన్లను ఈ కేసులో చేర్చారు. ఐపీసీ సెక్షన్లు 120బీ, 386, 409, 506, 419, 420, 467, 406 రెడ్ విత్ 34తో పాటు ఐటీ చట్టంలోని సెక్షన్ 66డీ కింద హరీశ్‌రావుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

అదృశ్యమైన ఇంటర్ విద్యార్థి సందీప్ ఆచూకీ లభ్యం..
మరుసటి రోజే కనిపెట్టిన చందానగర్ పోలీసులు!

- చాకచక్యంగా వ్యవహరించిన పోలీసులు.. కుమారుడి ఆచూకీ తెలియడంతో కుటుంబ సభ్యులకు ఊరట
- అక్టోబర్ 31న స్నేహితుల వద్దకు వెళ్తానని ఇంటి నుంచి బయలుదేరిన సందీప్
- ఇంటికి తిరిగి రాకపోవడంతో ఆందోళన చెందిన తల్లి.. చందానగర్ పోలీసులకు ఫిర్యాదు
- నవంబర్ 1 రాత్రి 8:30 గంటలకు యువకుడి ఆచూకీ గుర్తించిన పోలీసులు

సామాన్యుడి అస్త్రం / చందానగర్:

ఇంటి నుంచి బయటకు వెళ్లిన కుమారుడు తిరిగి రాకపోవడంతో ఆ కుటుంబం తీవ్ర ఆందోళనకు గురైంది. ఎక్కడ వెతికినా ఆచూకీ దొరకలేదు. స్నేహితులను అడిగినా సమాచారం లేదు. చివరకు పోలీసులను ఆశ్రయించగా, మరుసటి రోజే యువకుడి ఆచూకీ లభించింది. చందానగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో అదృశ్యమైన 18 ఏళ్ల ఇంటర్మీడియట్ విద్యార్థి నల్లబెల్లి సందీప్‌ను ఆదివారం రాత్రి పోలీసులు గుర్తించారు. ఈ ఘటనలో పోలీసులు వేగంగా స్పందించి యువకుడి ఆచూకీ కనిపెట్టడం కుటుంబ సభ్యులకు ఊరటనిచ్చింది.

కాలేజీకి వెళ్తానని చెప్పి.. సాయంత్రం మళ్లీ బయటకు!

చందానగర్‌లోని శిల్పా ఎన్‌క్లేవ్‌కు చెందిన నల్లబెల్లి వెంకటరమణ, సింహాచలం దంపతుల కుమారుడు సందీప్ (18) పటాన్‌చెరులోని మంజీరా కళాశాలలో ఇంటర్మీడియట్ చదువుతున్నాడు. అక్టోబర్ 31న ఉదయం 8 గంటల సమయంలో కళాశాలకు వెళ్తున్నానని చెప్పి ఇంటి నుంచి బయలుదేరాడు. అయితే ఉదయం 11 గంటల సమయంలో సందీప్ కళాశాలకు రాలేదంటూ యాజమాన్యం నుంచి అతడి తల్లికి ఫోన్ వచ్చింది.అదేరోజు సాయంత్రం 5:40 గంటల సమయంలో సందీప్ ఇంటికి తిరిగి వచ్చాడు. కళాశాల నుంచి ఫోన్ వచ్చిన విషయాన్ని అతడి సోదరి జయశ్రీ చెప్పడంతో, స్నేహితుల వద్దకు వెళ్లి వస్తానని చెప్పి మరోసారి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. ఆ తర్వాత తిరిగి రాలేదు.

రాత్రంతా ఆందోళన.. పోలీసులకు తల్లి ఫిర్యాదు

సాయంత్రం 6 గంటల సమయంలో పని ముగించుకుని ఇంటికి వచ్చిన తల్లి సింహాచలం, కుమారుడు ఇంట్లో లేకపోవడంతో ఆరా తీసింది. స్నేహితుల వద్దకు వెళ్లి ఉంటాడని తొలుత భావించినా, సమయం గడుస్తున్నా సందీప్ తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యుల్లో ఆందోళన మొదలైంది.చుట్టుపక్కల ప్రాంతాల్లో గాలించడంతో పాటు అతడి స్నేహితులను సంప్రదించినా ఎలాంటి సమాచారం లభించలేదు. దీంతో కుమారుడి ఆచూకీ కనిపెట్టాలని కోరుతూ నవంబర్ 1న సింహాచలం చందానగర్ పోలీసులకు ఫిర్యాదు చేసింది.

మరుసటి రోజే ఆచూకీ గుర్తించిన పోలీసులు

సందీప్ అదృశ్యమైన విషయంపై పోలీసులు స్పందించి అతడి ఆచూకీ గుర్తించారు. ఆదివారం (నవంబర్ 1) రాత్రి సుమారు 8:30 గంటలకు సందీప్‌ను పోలీసులు గుర్తించినట్లు సమాచారం. యువకుడి ఆచూకీ లభించడంతో కుటుంబ సభ్యుల ఆందోళనకు కొంతవరకు తెరపడింది.అయితే సందీప్ ఇంటి నుంచి వెళ్లిన తర్వాత ఎక్కడ ఉన్నాడు? స్నేహితుల వద్దకు వెళ్తానని చెప్పి ఎందుకు తిరిగి రాలేదు? పోలీసులు అతడిని ఎక్కడ గుర్తించారు? అనే అంశాలపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది.అదృశ్యం వెనుక గల కారణాలు, ఇతర పరిస్థితులపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉన్నప్పటికీ, ఫిర్యాదు అందిన తర్వాత పోలీసులు స్పందించి యువకుడి ఆచూకీ కనిపెట్టడం ఈ ఘటనలో కీలక పరిణామంగా నిలిచింది.



ధన్వాడలో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ



మైసూర్ అవధూత దత్త పీఠాధిపతి కి ఘన స్వాగతం.
పూర్ణకుంభంతో స్వాగతం పలికిన మంత్రి.
ధన్వాడ దత్తాత్రేయ ఆలయంలో లోక కళ్యాణ పూజ.
స్వామి ఆధ్యాత్మిక ప్రవచనం ,సనాతన ధర్మమే శాశ్వతం.
ధర్మ పరిరక్షణకు తమ వంతు కృషి, మంత్రి
పెద్ద సంఖ్యలో మండల ప్రజలు, నాయకులు.

మహదేవపూర్, సామాన్యుడి అస్తం

జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాటారం మండలం ధన్వాడ గ్రామం లో ఆదివారం రోజు ఆధ్యాత్మిక శోభను వెల్లివిరిసింది. ధన్వాడ గ్రామానికి మైసూర్ అవధూత దత్త పీఠం పీఠాధిపతి పరమ పూజ్యులు శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి రాకతో ఆధ్యాత్మిక శోభను సంతరించేలా చేసింది. మంథని నియోజకవర్గంలోని మండలాలతోపాటు గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు స్వామి వారి కృప కొరకు హాజరు కావడం జరిగింది. స్వామివారు ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ధన్వాడ గ్రామానికి చేరగా, రాష్ట్ర ఐటీ మరియు పరిశ్రమ శాసనసభ వ్యవహారాల మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, కుటుంబ సమేతంగా చేరి స్వామికి పూర్ణకుంభ స్వాగతం పలకడం జరిగింది. అలాగే వేద పండితుల మంత్రోచ్చరణలోతో స్వామి వారి పాద పూజ చేసి ప్రత్యేక ఆశీర్వాదం తీసుకున్నారు. అనంతరం అక్కడినుండి మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు నివాసానికి చేరి మంత్రి కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసిన అతిథి మర్యాదల్లో పాల్గొన్నారు స్వామి, ఈ సందర్భంగా నియోజకవర్గం ప్రజలు అలాగే మంత్రి కుటుంబం సకల శుభాలు కలగాలని దీవించారు స్వామి గణపతి సచ్చిదానంద స్వామి.

ధన్వాడ దత్తాత్రేయ ఆలయంలో లోక కళ్యాణ పూజ.

మైసూర్ అవధూత దత్త పీఠం పీఠాధిపతి గణపతి సచ్చిదానంద స్వామి ధన్వాడ గ్రామంలోని దత్తాత్రేయ ఆలయానికి చేరడంతో ఆలయ కమిటీ అర్చకులు మంగళ వాయిద్యాలు వేద మంత్రాలతో స్వామీజీ కు ఘన స్వాగతం పలికారు, ప్రత్యేకంగా మహిళలు హారతులు పట్టి బ్రహ్మరథం పట్టారు. స్వామీజీ ఆలయంలో శ్రీ దత్తాత్రేయ స్వామి వారికి ప్రత్యేక అభిషేకాలు అర్చన హోమాలు నిర్వహించడం జరిగింది. దేశం సుభిక్షంగా ఉండాలని అలాగే రాష్ట్ర ప్రజలందరూ సుఖ సంతోషంగా ఉండాలని, వర్షాలు సమృద్ధిగా కురవాలని పాడి పంటలు బాగా పండాలని, అలాగే నియోజకవర్గ ప్రజలు సుభిక్షంగా ఉండాలని లోక కళ్యాణ కోసం ప్రత్యేక పూజలు స్వామి వారు నిర్వహించడం జరిగింది.

స్వామి ఆధ్యాత్మిక ప్రవచనం ,సనాతన ధర్మమే శాశ్వతం.

సనాతన ధర్మమే జీవన విధానం అని అన్నారు మైసూర్ అవధూత దత్త పీఠం పీఠాధిపతి శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి, దత్తాత్రేయ ఆలయంలో లోక కళ్యాణం తో పాటు ప్రత్యేక పూజల అనంతరం ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ధర్మ సభలో పీఠాధిపతి సచ్చిదానంద స్వామి మాట్లాడుతూ, సనాతన ధర్మం ఈ ఒక్కరు సృష్టించింది కాదని, అనాదిగా వస్తున్న శాశ్వత ధర్మం సనాతన ధర్మమని అన్నారు స్వామి, ధర్మాన్ని ఆచరించడం వలన మనిషికి మనశ్శాంతి సంతోషం లభిస్తుందని అన్నారు స్వామి అలాగే నేటి యువత ఆధునికత పేరుతో తమ సంస్కృతిని మరిచిపోవడం జరుగుతుందని ఆవేదన వ్యక్తపరిచారు స్వామి, ప్రతి ఒక్కరూ తమ పిల్లలకు భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు భక్తి భావాన్ని నేర్పించాలని దేవాలయాలకు తీసుకువెళ్లాలని కోరారు స్వామి సచ్చిదానంద. మీరు ధర్మాన్ని కాపాడితే ధర్మం మిమ్ములను కాపాడుతుందని, ధర్మ రక్షణలో నడిచే వారికి ధర్మం ఎల్లవేళలా అండగా ఉంటుందని స్వామి హితవు పలికారు.

ధర్మ పరిరక్షణకు తమ వంతు కృషి, మంత్రి

సనాతన ధర్మ పరిరక్షణకు తమ వంతు కృషి చేస్తామని అన్నారు మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు. దత్తాత్రేయ ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన ధర్మ సభలో స్వామి ప్రవచన అనంతరం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మాట్లాడుతూ, మైసూర్ అవధూత దత్త పీఠం పీఠాధిపతి పరమ పూజ శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి ధన్వాడ గ్రామం పుణ్యక్షేత్రంగా మారిందని అన్నారు, స్వామి రాక తమకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని, స్వామి గారి ఆశీస్సులు మంథని నియోజకవర్గ ప్రజలపై ఉండాలని కోరారు మంత్రి శ్రీధర్ బాబు.


పెద్ద సంఖ్యలో మండల ప్రజలు, నాయకులు.

ప్రముఖ మైసూర్ అవధూత దత్త పీఠాధిపతి సచ్చిదానంద స్వామి ధన్వాడ గ్రామానికి రావడం, అలాగే గ్రామంలోని దత్తాత్రేయ ఆలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం, అలాగే పీఠాధిపతి గారిచే లోక కళ్యాణ పూజ కార్యక్రమం నిర్వహణ తోపాటు స్వామి వారి కృప కొరకు, మహాదేవపూర్ మండలం తో పాటు మంథని నియోజకవర్గానికి చెందిన మండలాలు అలాగే అనేక గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు, భూపాలపల్లి జిల్లా కేంద్రంతో పాటు జిల్లాలోని అనేక మండలాల నుండి ప్రజలతో పాటు, ప్రముఖులు, ఆధ్యాత్మిక గురువులు పూజారులు పెద్ద సంఖ్యలో పాల్గొనడం జరిగింది. అలాగే మహాదేవపూర్ మండల కాంగ్రెస్ పార్టీ ఆహ్వానం మేరకు పెద్ద సంఖ్యలో ఉమ్మడి మండల ప్రజలు, మండల పార్టీ అధ్యక్షుడు కటకం అశోక్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ కోట రాజబాబు, మహాదేవపూర్ సర్పంచ్ హసీనా అక్బర్ ఖాన్, తోపాటు పలు గ్రామాల సర్పంచులు, వార్డ్ సభ్యులు, సీనియర్ కార్యకర్తలు ఉన్నారు.

స్వామివారికి స్వాగతం పలికిన ప్రముఖులు.

ధన్వాడ గ్రామానికి మైసూర్ అవధూత దత్త పీఠం పీఠాధిపతి పరమ పూజ్యులు శ్రీ శ్రీ గణపతి సచ్చిదానంద స్వామి ప్రత్యేక హెలికాప్టర్ ద్వారా ధన్వాడ గ్రామానికి చేరుకోగా, వారికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, తోపాటు జిల్లా పోలీస్ అధికారి సిరి శెట్టి సంకీర్త, పుష్ప గుచ్ఛంతో అందించి స్వాగతించడం జరిగింది. అలాగే రామగుండం శాసనసభ్యుడు మక్కన్ సింగ్ ఠాకూర్ కూడా స్వామివారికి స్వాగతం పలికిన వారిలో ఉన్నారు.

చౌటుప్పల్‌లో జోగిని దారుణ హత్య..



- **నమ్మకంగా ఉంటూనే హత్య చేసిన ఇద్దరు అస్సాం శిష్యులు**
- **హత్య అనంతరం సొమ్ములతో కారులో పరారీ**
- **కారు జీపీఎస్ సిగ్నల్స్ ఆధారంగా నిందితులను పట్టుకున్న పోలీసులు**
- **దోపిడీ కోసమే హత్య జరిగిందని ప్రాథమిక నిర్ధారణ**

హైదరాబాద్,సామాన్యుడి అస్తం

యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్‌లో సంచలనం సృష్టించిన జోగిని హత్య కేసును పోలీసులు గంటల వ్యవధిలోనే ఛేదించారు. జోగిని రాళ్లబండ సుధాకర్‌ను హత్య చేసి, భారీగా నగదు, బంగారం దోచుకెళ్లిన ఇద్దరు శిష్యులను అదుపులోకి తీసుకున్నారు. మృతుడి కారులో పారిపోతున్న నిందితులను జీపీఎస్ సిగ్నల్స్ ఆధారంగా పట్టుకోవడం గమనార్హం. నంస్థాన్‌నారాయణపురం మండలం పుట్టపాకకు చెందిన రాళ్లబండ సుధాకర్ (50) కొంతకాలంగా చౌటుప్పల్‌లో నివసిస్తూ జోగినిగా, పండుగల పూజారిగా పేరుగాంచారు. ఈ క్రమంలో ఆయన ఆర్థికంగా బాగా స్థిరపడ్డారు. ఏటా అస్సాంలోని కామాఖ్య ఆలయానికి వెళ్లే సుధాకర్‌కు అక్కడే పవన్, హర్ష అనే ఇద్దరు యువకులతో పరిచయం ఏర్పడింది. మూడు రోజుల క్రితమే వారు ఆయన వద్ద శిష్యులుగా చేరి ఇంట్లోనే ఉంటున్నారు. శనివారం అర్ధరాత్రి సుధాకర్‌పై దాడి చేసిన నిందితులు.. కాళ్లు, చేతులు కట్టేసి, కళ్లలో పెప్పర్ స్ప్రే చల్లి, గొంతు నులిమి కిరాతకంగా హత్య చేశారు. అనంతరం ఇంట్లోని బీరువాలో ఉన్న సుమారు 130 తులాల బంగారం, 2.5 కిలోల వెండి, రూ. 10 లక్షల నగదును దోచుకున్నారు. వీటి మొత్తం విలువ రూ.3 కోట్ల వరకు ఉంటుందని అంచనా. సాక్ష్యాలు దొరక్కుండా సీసీటీవీ హార్డ్ డిస్క్‌ను కూడా తమ వెంట తీసుకెళ్లారు. పక్క ఇంట్లో ఉండే సుధాకర్ దత్తపుత్రుడు సురేష్, ఘటనను గుర్తించి పోలీసులకు సమాచారం ఇచ్చారు. రంగంలోకి దిగిన చౌటుప్పల్ సీఐ సతీశ్‌రెడ్డి బృందం, నిందితుల సెల్‌ఫోన్ సిగ్నల్స్, కారు జీపీఎస్ ఆధారంగా దర్యాప్తు ముమ్మరం చేసింది. నిందితులు పెద్ద అంబర్‌పేట్ ఓఆర్ఆర్ టోల్‌గేట్ దాటినట్లు గుర్తించి, జీపీఎస్ సాయంతో వారి కారును సిద్దిపేట సమీపంలో అడ్డగించి అదుపులోకి తీసుకున్నట్లు సమాచారం. జిల్లా ఎస్పీ అక్షంశ్ యాదవ్ ఘటనాస్థలిని పరిశీలించి, విచారణను పర్యవేక్షించారు. నమ్మిన శిష్యులే ఈ ఘాతుకానికి పాల్పడ్డారని కుటుంబ సభ్యులు ఆరోపిస్తున్నారు. ప్రస్తుతం నిందితులను విచారిస్తున్న పోలీసులు.. దోపిడీ కోసమే హత్య జరిగిందా? లేక ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా? అనే కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. నిందితుల నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకోవాల్సి ఉంది.

సర్కార్ బడిలో అల్పాహారం..



- **నెల రోజుల్లో 20వేల మందికి బ్రేక్ ఫాస్ట్..**
- **మెదక్ జిల్లాలో అమలవుతున్న పథకం..**
- **మరో 11మండలాల్లో అమలుకు సిద్ధం..**
- **ఇబ్బందులు కలగకుండా ప్రత్యేక చొరవ**
- **పాఠశాలల్లో విద్యార్థుల గైర్హాజరుకు బ్రేక్..**

మెదక్, నవంబర్ 1సామాన్యుడి అస్తం

తెలంగాణ ప్రభుత్వం(ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రభుత్వ పాఠశాలల బ్రేక్ఫాస్ట్ కార్యక్రమంలో(భాగంగా మెదక్ మార్కెట్ యార్డు లో ఏర్పాటు చేసిన సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్ సెప్టెంబర్ 26న ప్రారంభమైంది. హరే కృష్ణ మూవ్మెంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా అమలు భాగస్వామిగా వ్యవహరిస్తున్నఈ కిచెన్ విజయవంతంగా నెల రో జుల సేవలను పూర్తి చేసుకుంది. మెదక్ జి ల్లాలోని మెదక్, హవేలీ ఘన్పూర్, వెల్దుర్తి, రామాయంపేట, పాపన్నపేట ఐదు మండలాల్లోని 238 ప్రభుత్వ పాఠశాలలు, 5 ప్ర భుత్వ జూనియర్ కళాశాలల్లో చదువుతున్న మొత్తం 20,451 మంది విద్యార్థులకు ప్రతిరోజూ అల్పాహారం అందిస్తున్నారు.


మరో 11మండలాల్లో విస్తరించనున్న బ్రేక్ ఫాస్ట్..

త్వరలోనే ఈ కార్యక్రమాన్ని జిల్లాలోని మరో 11 మండలాల్లోని 395 పాఠశాలలు, 10 ప్రభుత్వ జూనియర్ కళాశాలలకు విస్తరించనున్నారు. తద్వారా మొత్తం 29,183 మంది విద్యార్థులకు నాణ్యమైన, పోషకాహారంతో కూడిన అల్పాహారం అందించేందు కు ఏర్పాట్లు చేస్తున్నారు. తెలంగాణ ప్రభు త్వం సీఎం చేతుల మీదుగా కొడంగల్లో పై ల ట్ ప్రాజెక్టుగా ఈ కార్యక్రమాన్ని ప్రారంభించింది. అనంతరం మధిర, మంథని, మంచి ర్యాల, కరీంనగర్, మెదక్ తదితర ప్రాంతాల కు విస్తరించింది. విద్యార్థులకు సమతుల్యమై న పోషకాహారం అందించేందుకు నేషనల్ ఇ న్స్టిట్యూట్ ఆఫ్ న్యూట్రిషన్సహకారంతో అల్పాహార మెనూను రూపొందించా రు. అంతేకాకుండా వివిధ రకాల అల్పాహారంతో పాటు విద్యార్థులకు రోజు విడిచి రో జు వేడి పాలను కూడా అందిస్తున్నారు. వి ద్యార్థులు ఉదయం ఆకలితో పాఠశాలలకు రాకుండా, పోషకాహారంతో కూడిన అల్పాహారం ద్వారా వారి ఆరోగ్యం, ఏకాగ్రత, పాఠ శాల హాజరు మెరుగుపరచడమే ఈ కార్యక్ర మం ప్రధాన లక్ష్యం అని హరే కృష్ణ మూవ్మె ంట్ చారిటబుల్ ఫౌండేషన్ ఇండియా ని ర్వాహకులు తెలిపారు. హాజరు శాతం మెరుగుపడింది..ప్రభుత్వ పాఠశాలలకు నాణ్యమైన గుణాత్మక విద్యను అందించడంతో బ్రేక్ ఫాస్ట్ పథకాన్ని అమలు చేస్తుంది. హరే రామ ఫౌండేషన్ ఆధ్వర్యంలో సీఎం బ్రేక్ ఫాస్ట్ పథకం ద్వారా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అత్యంత నాణ్యతతో కూడిన బ్రేక్ ఫాస్ట్ అందించడం జరుగుతుంది. దీని ద్వారా విద్యార్థులు హాజరు శాతం మెరుగుపడింది. అంతేకాదు ఉత్సాహవంతంగా ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యనభ్యసిస్తున్నారు.

హైదరాబాద్‌లో లేడీ కిలాడి: ఆన్‌లైన్‌లో చూసి చోరీలు.. అరెస్ట్ చేసిన పోలీసులు

- **హైదరాబాద్‌లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న 25 ఏళ్ల యువతి అరెస్ట్**
- **బురఖా ధరించి, కట్టర్ మెషిన్‌తో తాళాలు పగలగొట్టి చోరీలు**
- **ఆన్‌లైన్ వీడియోలు చూసి దొంగతనం టెక్నిక్స్ నేర్చుకున్న నిందితురాలు**
- **సుమారు రూ. 70 లక్షల విలువైన బంగారం, వెండి, నగదు స్వాధీనం**
- **ఆర్థిక ఇబ్బందుల వల్లే నేరాలకు పాల్పడినట్లు పోలీసుల వెల్లడి**

హైదరాబాద్,సామాన్యుడి అస్తం



హైదరాబాద్ నగరంలో వరుస దొంగతనాలకు పాల్పడుతూ పోలీసులకు సవాల్ విసిరిన 25 ఏళ్ల యువతిని ఉప్పల్ జోన్ పోలీసులు అరెస్ట్ చేశారు. ఆన్‌లైన్ వీడియోలు చూసి దొంగతనం చేసే పద్ధతులు నేర్చుకుని, తనను ఎవరూ గుర్తుపట్టకుండా బురఖా ధరించి నేరాలకు పాల్పడినట్లు పోలీసులు గుర్తించారు. నిందితురాలి నుంచి సుమారు రూ. 70 లక్షల విలువైన బంగారం, వెండి ఆభరణాలు, నగదు స్వాధీనం చేసుకున్నారు.పోలీసుల కథనం ప్రకారం.. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచకు చెందిన పాగ జయ (25) ఆర్థిక ఇబ్బందుల కారణంగా బీటెక్ మొదటి సంవత్సరంలోనే చదువు ఆపేసింది. 2023లో హైదరాబాద్‌కు వచ్చి, 2024లో వివాహం చేసుకుని న్యూ భరత్ నగర్ కాలనీలో నివసిస్తోంది. సులభంగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో దొంగతనాలను ఎంచుకుంది. ఇందుకోసం ఆన్‌లైన్ వీడియోల ద్వారా తాళాలు పగలగొట్టే పద్ధతులను నేర్చుకుంది.పగటిపూట తాళం వేసి ఉన్న ఇళ్లను లక్ష్యంగా చేసుకుని, తన గుర్తింపు బయటపడకుండా నల్లటి బురఖా, చేతికి గ్లౌజులు ధరించేది. బ్యాక్‌ప్యాక్‌లో హ్యాండ్ కటింగ్ మెషిన్ తీసుకెళ్లి, దానితో ఇంటి తాళాలు, బీరువాలు పగలగొట్టి బంగారం, వెండి, నగదు దోచుకెళ్లేది.అక్టోబర్ 26న ఉప్పల్‌లోని న్యూ భరత్ నగర్ కాలనీలో ఓ కుటుంబం గుడికి వెళ్లిన సమయంలో జయ వారి ఇంట్లో చోరీకి పాల్పడింది. మరుసటి రోజు ఇంటి యజమానులు ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు. సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా, నల్లటి బురఖా, నీలం రంగు బ్యాక్‌ప్యాక్‌తో ఉన్న మహిళ కదలికలు అనుమానాస్పదంగా కనిపించాయి. దీని ఆధారంగా దర్యాప్తు చేపట్టిన ఉప్పల్ పోలీసులు, మల్కాజ్‌గిరి సీసీఎస్ బృందం.. అక్టోబర్ 31న ఉప్పల్ ఎక్స్ రోడ్స్ వద్ద జయను అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ఆమె ఐదు దొంగతనాలు చేసినట్లు అంగీకరించింది.నిందితురాలి నుంచి 560 గ్రాముల బంగారం, 1.5 కిలోల వెండి వస్తువులు, కొంత నగదు, ఒక ఐఫోన్ 17ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

రాబోయే 48 గంటలు కీలకం..

రాప్తాడులో యువకుడి దాడిలో తీవ్రంగా గాయపడిన బాలిక
మెరుగైన చికిత్స కోసం బెంగళూరు తరలింపు
బెంగళూరు వెళ్లి బాలికను పరామర్శించి, కుటుంబానికి ధైర్యం చెప్పిన లోకేశ్
బాలికకు అత్యుత్తమ వైద్యం అందిస్తామని, కుటుంబానికి అండగా ఉంటామని హామీ
స్కూల్‌లో నిర్మాణ పనుల ముసుగులో దుండగుడు ప్రవేశించాడని వెల్లడి
నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూస్తామని, చట్టపరమైన అన్ని చర్యలు తీసుకుంటామని స్పష్టీకరణ



అమరావతి,నవంబర్1సామాన్యుడి అస్త్రం

రాప్తాడు పాఠశాలలో దుండగుడి దాడిలో అత్యంత దారుణంగా గాయపడిన పదో తరగతి విద్యార్థినిని ఆంధ్రప్రదేశ్ విద్యా ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ పరామర్శించారు. మెరుగైన వైద్యం కోసం బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రికి తరలించిన బాలికను ఆయన ఆదివారం స్వయంగా వెళ్లి చూశారు. బాలిక ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాలిక కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని, బాలిక సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకునే వరకు అయ్యే పూర్తి వైద్య ఖర్చులను ప్రభుత్వమే భరిస్తుందని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు.”రాప్తాడులో జరిగిన ఘటన అత్యంత దురదృష్టకరం, బాధాకరం. ఇలాంటివి జరగాల్సింది కాదు. విషయం తెలిసిన వెంటనే పోలీసు, ఆరోగ్య శాఖలను అప్రమత్తం చేశాను. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్యులు దాదాపు 8 గంటల పాటు శ్రమించి బాలికను విషమ పరిస్థితి నుంచి గట్టెక్కించారు. ఆ తర్వాత మెరుగైన చికిత్స కోసం గ్రీన్ ఛానెల్ ఏర్పాటు చేసి బెంగళూరులోని మణిపాల్ ఆసుపత్రికి తరలించాం. ఇక్కడకు తీసుకువచ్చిన వెంటనే వైద్య బృందం స్పందించి దాదాపు 12 గంటల పాటు సుదీర్ఘమైన శస్త్రచికిత్స నిర్వహించింది. ప్రస్తుతం బాలికను ఐసీయూకి తరలించారు. రాబోయే 48 గంటలు చాలా కీలకం. మనందరి ప్రార్థనలు ఆ బిడ్డకు ఎంతో అవసరం. ఆమె మన బిడ్డ, మనందరి మద్దతుతో సంపూర్ణ ఆరోగ్యంతో తిరిగి రావాలి” అని లోకేశ్ ఆకాంక్షించారు.ఈ ఘటనపై ప్రభుత్వం చాలా తీవ్రంగా స్పందించిందని లోకేశ్ స్పష్టం చేశారు. “పాఠశాలలో ‘భవిత’ సెంటర్ నిర్మాణ పనులు జరుగుతున్నాయి. ఆ నిర్మాణ పనులకు వచ్చే కార్మికుడి ముసుగులో దుండగుడు పాఠశాలలోకి ప్రవేశించి ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. ఇది కచ్చితంగా భద్రతా లోపమే. నిందితుడిని పట్టుకునేందుకు పోలీసులు గాలిస్తున్నారు. ఘటనకు ముందు అతడు ఫోన్ స్విచ్ ఆఫ్ చేశాడు. అతడిని త్వరలోనే పట్టుకుంటాం. ఈ ఘటనకు బాధ్యులైన వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ వదిలిపెట్టం. చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుని నిందితుడికి కఠిన శిక్ష పడేలా చూస్తాం” అని ఆయన గట్టిగా చెప్పారు.ఈ దాడిని ప్రత్యక్షంగా చూసిన తోటి విద్యార్థులు, ఉపాధ్యాయులు తీవ్ర మానసిక ఆందోళనకు గురయ్యారని, వారికి ఇప్పటికే కౌన్సెలింగ్ ప్రారంభించామని లోకేశ్ తెలిపారు. “పిల్లల మానసిక ఆరోగ్యం మాకు చాలా ముఖ్యం. ఈ గాయం నుంచి వారు కోలుకోవడానికి కనీసం ఏడాది పట్టొచ్చు. అందుకే వారి కుటుంబ సభ్యులతో మాట్లాడి, నిపుణులతో కౌన్సెలింగ్ ఇప్పిస్తున్నాం. తల్లిదండ్రుల్లో మళ్లీ ధైర్యం నింపి, పిల్లలను పాఠశాలలకు పంపేలా చూసే బాధ్యత మాది” అని అన్నారు.పాఠశాలల్లో భద్రతా వ్యవస్థను మరింత పటిష్ఠం చేస్తామని లోకేశ్ హామీ ఇచ్చారు. “సాధారణంగా పాఠశాలల్లోకి బయటి వ్యక్తులను అనుమతించం. ప్రధానోపాధ్యాయుడి అనుమతి తప్పనిసరి. కానీ ఇక్కడ నిర్మాణ పనుల వల్ల ఈ లోపం జరిగింది. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకుంటాం” అని వివరించారు. దాడిని అడ్డుకునే క్రమంలో గాయపడిన మరో బాలిక అనంతపురంలో చికిత్స పొందుతోందని, ఆమె క్షేమంగా ఉందని తెలిపారు. బాధితురాలి గుర్తింపును గోప్యంగా ఉంచాలని, ఆమె కోలుకునే క్రమంలో మీడియా కూడా సహకరించాలని లోకేశ్ విజ్ఞప్తి చేశారు.




ఏపీకి మరో తుపాను ముప్పు..
ఢిల్లీ పర్యటన రద్దు చేసుకున్న సీఎం చంద్రబాబు

బంగాళాఖాతంలో తుపానుగా మారిన వాయుగుండం
రేపటికి తీవ్ర తుపానుగా మారుతుందంటున్న వాతావరణ నివేదికలు
బాపట్ల వద్ద తీరం చేరే అవకాశం
అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష
ముందస్తు చర్యలపై కీలక ఆదేశాలు

అమరావతి,నవంబర్1సామాన్యుడి అస్త్రం

ఆంధ్రప్రదేశ్‌ను మరో తుపాను గండం వెంటాడుతోంది. బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుపానుగా మారింది. ఇది తీవ్ర తుపానుగా మారే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించడంతో రాష్ట్ర ప్రభుత్వం అప్రమత్తమైంది. ఈ విపత్కర పరిస్థితుల నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు రేపటి ఢిల్లీ పర్యటనను రద్దు చేసుకున్నారు. ఆయన ఉన్నతాధికారులతో అత్యవసర సమీక్షా సమావేశం నిర్వహించి, తుపానును ఎదుర్కొనేందుకు తీసుకోవాల్సిన ముందస్తు చర్యలపై కీలక ఆదేశాలు జారీ చేశారు.వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, నైరుతి బంగాళాఖాతంలో ఉన్న వాయుగుండం వేగంగా బలపడి తీవ్ర వాయుగుండంగా, అనంతరం తుపానుగా మారనుంది. రేపటికి (నవంబరు 2) ఇది పశ్చిమ మధ్య బంగాళాఖాతంలో తీవ్ర తుపానుగా రూపాంతరం చెందుతుందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ తుపాను నవంబరు 3న ఉదయం బాపట్ల సమీపంలో తీరం దాటే అవకాశం ఉందని, ఆ సమయంలో గంటకు 100 నుంచి 110 కిలోమీటర్ల వేగంతో ప్రచండ గాలులు వీస్తాయని హెచ్చరించారు.ఈ తుపాను ప్రభావంతో నవంబరు 2 నుంచి దక్షిణ, మధ్య కోస్తా జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు, అక్కడక్కడ అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. నవంబరు 3, 4 తేదీల్లో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అత్యంత భారీ వర్షాలు పడతాయని అంచనా వేశారు. ముఖ్యంగా 20 మండలాల్లో అత్యంత భారీ వర్షాలు కురవచ్చని అధికారులు గుర్తించారు. వీటిలో ఏలూరు జిల్లాలో 9, కృష్ణాలో 5, ఎన్టీఆర్ జిల్లాలో 5, బాపట్లలో ఒక మండలం ఉన్నాయి. నవంబరు 3న ఏలూరు జిల్లాలో సగటున 179 మిల్లీమీటర్లు, కృష్ణాలో 163, ఎన్టీఆర్‌లో 161, పశ్చిమ గోదావరిలో 147, గుంటూరులో 119, బాపట్లలో 104 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వివరించారు.భారీ వర్షాల కారణంగా బుడమేరు వద్ద నవంబరు 3న సుమారు 32,500 క్యూసెక్కుల వరద ప్రవాహం రావచ్చని, అలాగే ఎర్రకాల్వ, గోనెలవాగు, జల్లేరు, పంపా వంటి జలాశయాలకు భారీ వరద ముప్పు పొంచి ఉందని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. బలమైన గాలుల వల్ల 12 జిల్లాల్లో సుమారు 12,102 నుంచి 15,128 విద్యుత్ స్తంభాలు దెబ్బతినవచ్చని ప్రాథమికంగా అంచనా వేశారు.ఇదే సమావేశంలో, ఇటీవల రాష్ట్రాన్ని అతలాకుతలం చేసిన ‘అర్నబ్’ తుపాను నష్టం, సహాయక చర్యలపై కూడా అధికారులు సీఎంకు నివేదిక సమర్పించారు. ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనుల పురోగతిని చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. అన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాను పూర్తిగా పునరుద్ధరిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి హామీ ఇచ్చారు. రాబోయే తుపాను వల్ల ప్రాణ, ఆస్తి నష్టాన్ని వీలైనంత మేర తగ్గించేందుకు అధికార యంత్రాంగం సర్వసన్నద్ధంగా ఉండాలని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.



మున్సిపల్ పోలింగ్ చాలావరకు ప్రశాంతం..

రాష్ట్రంలో ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్
ఎస్ఈసీ అనిల్ పునేఠా ప్రెస్ మీట్
పల్నాడు, అనంతపురం జిల్లాల్లో కొన్ని ఘటనలు జరిగాయని వెల్లడి
విజయవాడలో పోలింగ్ ఆలస్యం కావడంతో సమయం పొడిగింపు
అధికారుల నుంచి నివేదికలు వస్తేనే చర్యలుంటాయని స్పష్టం చేసిన పునేఠా

అమరావతి,నవంబర్1,(రియల్ అడ్వైజర్)

రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల పోలింగ్ స్వల్ప ఘటనలు మినహా చాలావరకు ప్రశాంతంగా ముగిసిందని రాష్ట్ర ఎన్నికల కమిషనర్ (ఎస్ఈసీ) అనిల్ కుమార్ పునేఠా వెల్లడించారు. పల్నాడు, అనంతపురం జిల్లాల్లో కొన్ని హింసాత్మక ఘటనలు జరిగినట్లు తమ దృష్టికి వచ్చిందని, వాటిపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీల నుంచి నివేదికలు అందిన తర్వాత రీపోలింగ్‌పై నిర్ణయం తీసుకుంటామని స్పష్టం చేశారు. మధ్యాహ్నం 3 గంటల వరకు రాష్ట్రవ్యాప్తంగా 48.03 శాతం పోలింగ్ నమోదైందని ఆయన తెలిపారు. ఆదివారం సాయంత్రం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ పోలింగ్ సరళిని వివరించారు.పోలింగ్ ప్రక్రియను ఎప్పటికప్పుడు పర్యవేక్షించామని, ఉదయం నుంచి శ్రీకాకుళం, పల్నాడు, కడప సహా పలు జిల్లాల నుంచి వివిధ పార్టీల ప్రతినిధులు వచ్చి ఫిర్యాదులు అందజేశారని పునేఠా తెలిపారు.

రాష్ట్రమంతా ప్రశాంతం.. కడపలో వైసీపీ హింసకు ముందే ప్లాన్ చేసింది: మంత్రి లోకేశ్





కడపలో హింసకు వైసీపీ ముందుగానే సిద్ధమైందని మంత్రి లోకేశ్ ఆరోపణ
రాష్ట్రమంతటా ప్రశాంతంగా పోలింగ్ జరుగుతోందని వెల్లడి
చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరిక
ప్రజలు నిర్భయంగా ఓటు హక్కు వినియోగించుకోవాలని పిలుపు
కడప సహా కొన్నిచోట్ల స్వల్ప ఘటనలు జరిగినట్లు వెల్లడి

అమరావతి,సామాన్యుడి అస్త్రం

రాష్ట్రంలో పురపాలక ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరుగుతున్నప్పటికీ, కడప జిల్లాలో హింసకు పాల్పడేందుకు వైసీపీ ముందుగానే సన్నద్ధమైనట్లు కనిపిస్తోందని రాష్ట్ర మంత్రి నారా లోకేశ్ తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రశాంత వాతావరణం ఉండగా, కడపలో మాత్రం ప్రతిపక్షం తీరు అనుమానాస్పదంగా ఉందని ఆయన అన్నారు.ఈ మేరకు నారా లోకేశ్ ‘ఎక్స్’ వేదికగా ఒక పోస్ట్ చేశారు. “రాష్ట్రంలోని మిగతా ప్రాంతాల్లో పోలింగ్ శాంతియుతంగా సాగుతుంటే, కడపలో మాత్రం వైసీపీ హింసకు పూర్తి సన్నాహాలతో వచ్చినట్లుంది” అని ఆయన పేర్కొన్నారు. ఎవరైనా చట్టాన్ని చేతుల్లోకి తీసుకుంటే ఎన్నికల అధికారులు కఠినంగా వ్యవహరిస్తారని హెచ్చరించారు. ప్రజలు ఎలాంటి భయాలకు లోనుకాకుండా, పెద్ద సంఖ్యలో పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని లోకేశ్ పిలుపునిచ్చారు.నేడు రాష్ట్రంలోని 92 పట్టణ స్థానిక సంస్థలకు పోలింగ్ జరుగుతోంది. మధ్యాహ్నం వరకు రాష్ట్రవ్యాప్తంగా సుమారు 22 శాతం పోలింగ్ నమోదైనట్లు అధికారులు తెలిపారు. కడపతో సహా కొన్ని ప్రాంతాల్లో జరిగిన కొన్ని స్వల్ప సంఘటనలు మినహా, పోలింగ్ ప్రక్రియ ప్రశాంతంగానే సాగుతోందని వారు పేర్కొన్నారు.

ఏపీలో ముగిసిన మున్సిపల్ ఎన్నికల పోలింగ్..



ఏపీలో 92 పట్టణ స్థానిక సంస్థలకు పోలింగ్
సాయంత్రం 5 గంటలకు ముగిసిన పోలింగ్.. క్యూలో ఉన్నవారికి అవకాశం
నగరాల్లో తక్కువ, చిన్న పట్టణాల్లో అధిక పోలింగ్ శాతం నమోదు
మధ్యాహ్నం 3 గంటల సమయానికి రాష్ట్ర సగటు 48.03 శాతంగా వెల్లడి
నవంబర్ 3న ఓట్ల లెక్కింపు, ఫలితాల వెల్లడి

అమరావతి,నవంబర్1సామాన్యుడి అస్త్రం

ఆంధ్రప్రదేశ్‌లో అత్యంత ఆసక్తిగా ఎదురుచూస్తున్న పట్టణ స్థానిక సంస్థల (మున్సిపల్) ఎన్నికల పోలింగ్ ప్రక్రియ ఆదివారం సాయంత్రం 5 గంటలకు ముగిసింది. చెదురుమదురు ఘటనలు మినహా రాష్ట్రవ్యాప్తంగా పోలింగ్ ప్రశాంతంగా జరగడంతో అధికారులు ఊపిరి పీల్చుకున్నారు. మొత్తం 92 పట్టణ స్థానిక సంస్థల్లో తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్న అభ్యర్థుల భవితవ్యం బ్యాలెట్ బాక్సుల్లో నిక్షిప్తమైంది. నవంబర్ 3వ తేదీన ఓట్ల లెక్కింపు జరిపి, ఫలితాలను వెల్లడించనున్నారు.రాష్ట్రంలోని 13 మున్సిపల్ కార్పొరేషన్లు, 79 మున్సిపాలిటీలు/నగర పంచాయతీలకు ఎన్నికలు జరిగాయి. ఇప్పటికే 8 చోట్ల చైర్‌పర్సన్‌తో పాటు వార్డు సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నికైన విషయం తెలిసిందే. మిగిలిన స్థానాలకు ఉదయం 7 గంటలకు ప్రారంభమైన పోలింగ్, సాయంత్రం 5 గంటల వరకు కొనసాగింది. నిర్దేశిత సమయానికి పోలింగ్ కేంద్రాల వద్ద క్యూలైన్లలో నిల్చున్న ఓటర్లందరికీ తమ ఓటు హక్కును వినియోగించుకునే అవకాశం కల్పించారు. ఈ ఎన్నికల కోసం రాష్ట్రవ్యాప్తంగా సుమారు 99 లక్షల మంది ఓటర్లు అర్హత పొందగా, 11,000 పైగా పోలింగ్ కేంద్రాలను ఎన్నికల సంఘం ఏర్పాటు చేసింది.

ఓటింగ్ సరళి.. ఆసక్తికర గణాంకాలు

ఈ ఎన్నికల్లో ఓటింగ్ సరళి విభిన్నంగా కనిపించింది. ప్రధాన నగరాల్లో ఓటర్లు ఓటు వేయడానికి పెద్దగా ఆసక్తి చూపకపోగా, చిన్న పట్టణాలు, మున్సిపాలిటీల్లో మాత్రం ఉదయం నుంచే ఓటర్లు పోలింగ్ కేంద్రాలకు పోటెత్తారు. రాష్ట్ర ఎన్నికల సంఘం విడుదల చేసిన గణాంకాల ప్రకారం, మధ్యాహ్నం 3 గంటల సమయానికి రాష్ట్ర సగటు పోలింగ్ శాతం 48.03%గా నమోదైంది. ప్రధాన నగరాలైన విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, తిరుపతి వంటి చోట్ల పోలింగ్ మందకొడిగా సాగింది. అదే సమయంలో చిన్న పట్టణాల్లో ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. సాయంత్రం 5 గంటల వరకు తుది పోలింగ్ శాతం మరింత పెరిగే అవకాశం ఉందికొన్ని ప్రాంతాల్లో అధికార పార్టీ అక్రమాలకు పాల్పడిందని, రీపోలింగ్ నిర్వహించాలని వైసీపీ నేతలు డిమాండ్ చేశారు. ఒంగోలులో టీడీపీ, వైసీపీ కార్యకర్తల మధ్య స్వల్ప ఘర్షణ చోటుచేసుకుంది. పాలకొండలో ఓ నవ వధువు పెళ్లి దుస్తుల్లోనే పోలింగ్ కేంద్రానికి వచ్చి ఓటు వేయడం అందరి దృష్టిని ఆకర్షించింది. మొత్తం మీద, పోలింగ్ ప్రశాంతంగా ముగియడంతో అందరి దృష్టి ఇప్పుడు నవంబర్ 3న జరిగే ఓట్ల లెక్కింపుపైనే ఉంది.

రోడ్ల 'స్వీపింగ్'కి లీజుల బ్రేక్!



◆సీఎంసీ సాహసోపేత నిర్ణయం

◆రూ. 3.85 కోట్లతో 7 స్వీపింగ్ యంత్రాల కొనుగోలుకు శ్రీకారం

◆ప్రజాధనం వృథాకు అడ్డుకట్ట వేసేలా టెండర్ల ఆహ్వానం

◆మూడేళ్ల పాటు తయారీ సంస్థకే నిర్వహణ బాధ్యతలు

◆జీహెచ్ఎంసీ, ఎంఎంసీల్లోనూ మొదలైన ఆలోచన

హైదరాబాద్ , నవంబర్ 1సామాన్యుడి అస్త్రం

గ్రేటర్ పరిధిలో ప్రధాన రహదారుల శుభ్రత కోసం ఏళ్ల తరబడి కొనసాగుతున్న 'స్వీపింగ్ మెషిన్ల లీజు'(విధానం లో ప్రజాధనం దుర్వినియోగం అవుతోందన్న విమర్శలకు సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్) (సీఎంసీ) చెక్ పెట్టిందిప్రైవేటు ఏజెన్సీలకు కోట్ల రూపాయలు దోచిపెట్టే లీజు పద్ధతికి స్వస్తి పలికి, సొంతంగానే యం త్రాలను కొనుగోలు చేసేందుకు సిద్ధమైంది. స్వచ్ఛ భారత్ (అర్బన్) 2.0 మిషన్ కింద మంజూరైన రూ.3.85 కోట్ల నిధులతో ఏడు స్వీపింగ్ మెషిన్లను సమకూర్చుకునేందుకు సీఎంసీ అధికారులు టెండర్లు ఆహ్వానించారు.కొనుగోలు చేసిన యంత్రాల నిర్వహ ణ (మెయింటెనెన్స్) బాధ్యతలను కూడా మూడేళ్ల పాటు తయారీ సంస్థకే అప్పగించేలా పక్కా నిబంధనలు పొందుపరిచారు. సీఎంసీ తీసుకున్న ఈ నిర్ణయం ఇప్పుడు జీహెచ్ఎంసీ, మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్ (ఎంఎంసీ) వ్యాప్తంగా ఆసక్తికర చర్చ కు దారితీసింది.

కోట్లలో నిధుల ఆదా....

మున్సిపల్ కార్పొరేషన్లలో రోడ్ల స్వీపింగ్ పేరుతో ఏటా రూ.కోట్లు ప్రైవేట్ కాంట్రాక్టర్ల ఖాతాల్లోకి చేరుతున్నాయి. లీజు విధానం వల్ల ప్రజాధనం దుర్వినియోగం అవుతుందని... సొంత కొనుగోలు వల్ల జరిగే క్యూర్, జిహెచ్ఎంసికి ఆదాయం ఆదా అవుతుందని అధికారులు ప్రణాళికలు రచిస్తున్నారు.జీహెచ్ఎంసీ, సీఎంసీ పరిధిలో ఒక్కో స్వీ పింగ్ మెషిన్కు ఇంధనం, డ్రైవర్, నిర్వహణ పేరుతో నెలకు రూ.5 లక్షల నుంచి రూ.6.5 లక్షల వరకు కాంట్రాక్టర్లకు చెల్లిస్తున్నారు. ఒక్కో యంత్రానికి ఏటా రూ.60 లక్షల నుం చి రూ.75 లక్షల ప్రజాధనం ఖర్చవుతోంది. 10 మెషిన్ల లీజుకే ఏటా దాదాపు రూ.6 కోట్ల నుంచి రూ.7.5 కోట్లు మున్సిపాలిటీలు వెచ్చిస్తున్నాయి

సొంత కొనుగోలుతో రూ.కోట్ల ఆదా

సీఎంసీ ప్రతిపాదన ప్రకారం రూ.3.85 కోట్లతో 7 యంత్రాలు కొనుగోలు చేస్తున్నా రు. అంటే ఒక్కో యంత్రం కొనుగోలు ధర దాదాపు రూ.55 లక్షలు. ఒక్క ఏడాది లీజు ఖర్చుతోనే యంత్రం మున్సిపాలిటీకి సొంతమవుతుంది. మొదటి ఏడాదిలోనే మెషిన్ ధర రికవర్ అవ్వడమే కాకుండా, 3 ఏళ్ల నిర్వహణ ఒప్పందం వల్ల కార్పొరేషన్కు ప్రతి ఏటా రూ.4 కోట్ల నుంచి రూ.5 కోట్ల వరకు ప్రజాధనం మిగులుతుంది.

కాంట్రాక్టర్ 'తూతూమంత్రం'.. నిధుల స్వీపింగ్

రోడ్లను శుభ్రం చేయడం పక్కన పెట్టి, జిపిఎస్ ట్రాకింగ్లు, ట్రిప్పుల లెక్కల్లో హెచ్చుతగ్గులు చూపుతూ ప్రైవేటు ఏజెన్సీలు నిధులను 'స్వీప్' చేస్తున్నాయనే విమర్శలు ఉన్నా యి. లీజు యంత్రాలు సరిగ్గా తిరగకపోవడం, రాత్రి వేళల్లో తూతూమంత్రంగా ప నులు కానిచ్చేయడంతో ప్రజాధనం నీళ్లపాలవుతోంది. సీఎంసీ నిర్ణయంతో ఈ అ క్రమాలకు అడ్డుకట్ట పడనుంది.

అధికారుల అంతర్మథనం.... అందరూ ఓకే చెప్తారా?....

యంత్రాలను సొంతంగా కొనుగోలు చేస్తే డ్రైవర్లు, సాంకేతిక సిబ్బంది నియామకం,పర్యవేక్షణ బాధ్యత కార్పొరేష్ప పడు తుందని కొందరు అధికారులు సాకులు చూ పే అవకాశం లేకపోలేదు. మరోవైపు, ఏటా క్రమం తప్పకుండా వచ్చే లీజు టెండర్లలో ల బ్ధి పొందే విభాగాల నుంచి కొంత అంతర్గత ప్రతిఘటన ఎదురైనా.. సీఎంసీ పక్కా నిబంధనలతో ముందుకెళ్తోంది. మూడేళ్ల నిర్వహ ణను తయారీ సంస్థలకే అప్పగించడం వల్ల సిబ్బంది, విడిభాగాల సమస్య తలెత్తకుండా చెక్ పెట్టింది.

జీహెచ్ఎంసీ, ఎంఎంసీలూ అడుగులు వేయాలి.

సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చూపిన ఈ బాటను జీహెచ్ఎంసీ, మల్కాజ్గిరి మున్సిపల్ కార్పొరేషన్లు కూడా పరిశీలించాల్సిన అవసరం ఉంది. లీజు విధానానికి స్వస్తి పలికి సొంత కొనుగోలు మోడల్ను అమలు చేస్తే ఏటా వందలాది కోట్ల రూపాయల ప్రజాధనం దుర్వినియోగం కాకుండా... పారదర్శకమైన టెండర్ విధానంతో నగర రోడ్లు క్లీన్గా మారడమే కాకుండా మున్సిపల్ ఖజానాపై తీవ్ర భారం తగ్గుతుంది.

ఢిల్లీ ర్యాలీపై వినూత్న పిలుపు..

◆ నిరసనతో పాటు షాపింగ్ కూడా చేయాలన్న రాహుల్

◆ఢిల్లీ ర్యాలీకి వచ్చేవారు నిరసనతో పాటు షాపింగ్ చేయాలన్న రాహుల్

◆పండగ సీజన్లో వ్యాపారం దెబ్బతింటుందని వ్యాపారుల ఆందోళన

◆వ్యాపారుల్లో బీజేపీ భయాలు సృష్టిస్తోందని రాహుల్ ఆరోపణ

◆ఎన్నికల కమిషనర్కు వ్యతిరేకంగా ఇండియా కూటమి నిరసన ర్యాలీ



న్యూఢిల్లీ,నవంబర్1సామాన్యుడి అస్త్రం

ఇండియా కూటమి నేడు (ఆదివారం) ఢిల్లీలో తలపెట్టిన భారీ ర్యాలీపై నెలకొన్న వివాదానికి కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ తనదైన శైలిలో స్పందించారు. ఈ ర్యాలీ వల్ల పండగ సీజన్లో వ్యాపారం దెబ్బతింటుందని వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేయగా, రాహుల్ వినూత్నంగా స్పందించారు. 'నిరసనలో పాల్గొనండి, అలాగే కాస్త షాపింగ్ కూడా చేసి స్థానిక వ్యాపారులకు అండగా నిలవండి' అని ర్యాలీకి వచ్చేవారికి పిలుపునిచ్చారు.శనివారం ఎక్స్ వేదికగా ఒక వీడియోను పోస్ట్ చేసిన ఆయన "రేపు రామ్లీలా మైదానానికి లక్షలాది మంది వస్తున్నారు. ఇది దీపావళి, ఛత్, భాయ్దూజ్ పండగల సమయం. బయట నుంచి వచ్చేవారు ఇక్కడి వ్యాపారులకు సాయపడాలి. ప్రొటెస్ట్ చేయండి, మార్చ్లో పాల్గొనండి, అలాగే కొంత షాపింగ్ కూడా చేయండి. దీనివల్ల వ్యాపారులకు మేలు జరుగుతుంది" అని పేర్కొన్నారు. వ్యాపారుల ఆందోళన వెనుక బీజేపీ ఉందని, ఆ పార్టీ భయంతో పుకార్లు వ్యాప్తి చేస్తోందని ఆరోపించారు. ర్యాలీతో పాటు లక్షలాది మంది స్థానిక దుకాణాల్లో కొనుగోళ్లు చేయడం వల్ల వ్యాపారులకు లాభం చేకూరుతుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.ఈ ర్యాలీని నవంబర్ 11 తర్వాత నిర్వహించాలని కోరుతూ చాంబర్ ఆఫ్ ట్రేడ్ అండ్ ఇండస్ట్రీ (సీటీఐ) ఇండియా కూటమి నేతలకు లేఖ రాసింది. పండగ సీజన్లో సుమారు 10 లక్షల మంది ప్రజలు, 15-20 వేల వాహనాలు ఢిల్లీకి రావడం వల్ల సెంట్రల్, పాత ఢిల్లీ మార్కెట్లలో రోజుకు రూ.10,000 నుంచి రూ.12,000 కోట్ల వ్యాపారం నష్టపోయే ప్రమాదం ఉందని సీటీఐ ఛైర్మన్ బ్రిజేష్ గోయల్ ఆందోళన వ్యక్తం చేశారు. ముఖ్యంగా ధనత్రయోదశి, దీపావళి సమీపిస్తున్న తరుణంలో ఇది కీలకమైన సమయమని వారు పేర్కొన్నారు.ర్యాలీ నేపథ్యం ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ నియామకం, ఓటర్ల జాబితా సవరణ వంటి అంశాలపై నిరసనగా ఇండియా కూటమి ఈ ర్యాలీని నిర్వహిస్తోంది. ఇటీవల కూటమి నిర్వహించిన మాక్ పార్లమెంట్లో జ్ఞానేష్ కుమార్ను సింబాలిక్గా అభిశంసించడం రాజకీయంగా చర్చనీయాంశమైంది. బీజేపీ ఈ చర్యను విమర్శించగా, హోం మంత్రి అమిత్ షా ఎన్నికల జాబితాపై ప్రత్యేక చర్చకు రావాలని సవాలు విసిరారు.ఇదిలా ఉండగా, ఢిల్లీ పోలీసులు ఈ ర్యాలీకి షరతులతో కూడిన అనుమతి ఇచ్చారు. నిర్దేశించిన ప్రదేశాల్లోనే వాహనాలను పార్క్ చేయాలని స్పష్టం చేశారు.

రాంలీలా మైదాన్లో ఇండియా కూటమి భారీ సభ.. ఢిల్లీలో హైఅలర్ట్



◆ఇండియా కూటమి ఆధ్వర్యంలో రాంలీలా మైదాన్లో నేడు భారీ బహిరంగ సభ

◆సుమారు 4 వేల మంది పోలీసులతో పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు

◆ఏఐ కెమెరాలు, డ్రోన్లతో నిరంతర నిఘా.. పలు మార్గాల్లో ట్రాఫిక్ ఆంక్షలు

◆ఓటర్ల జాబితా సవరణ, సీఈసీ నియామకంపై నిరసనగా ర్యాలీ

న్యూఢిల్లీ,నవంబర్సామాన్యుడి అస్త్రం

తెలంగాణ నుంచి వచ్చే కార్యకర్తల కోసం ఏర్పాట్లను సమీక్షించిన ఎంపీలు

ఇండియా కూటమి ఆధ్వర్యంలో న్యూఢిల్లీలోని రాంలీలా మైదానంలో నేడు (ఆదివారం) భారీ బహిరంగ సభ జరగనుంది. ఈ సభకు వేలాదిమంది ప్రజలు తరలివస్తారన్న అంచనాల నేపథ్యంలో ఢిల్లీ పోలీసులు అసాధారణ రీతిలో భద్రతా ఏర్పాట్లు చేశారు. ఓటర్ల జాబితా సవరణ (ఎస్ఐఆర్), ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ నియామకాన్ని వ్యతిరేకిస్తూ ఇండియా కూటమి ఈ నిరసన కార్యక్రమాన్ని నిర్వహిస్తోంది.ఈ సభకు సుమారు 40,000 నుంచి 50,000 మంది హాజరవుతారని పోలీసులు అంచనా వేస్తున్నారు. దీంతో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా 3,500 నుంచి 4,000 మంది ఢిల్లీ పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాల (సీఏపీఎఫ్) సిబ్బందిని మోహరించారు. సభా ప్రాంగణాన్ని 14 జోన్లుగా విభజించి, ప్రతి జోన్ను ఏసీపీ స్థాయి అధికారి పర్యవేక్షణలో ఉంచారు. మొత్తం భద్రతను అడిషనల్ డీసీపీ ర్యాంకు అధికారులు పర్యవేక్షిస్తున్నారు. 250కి పైగా హై-డెఫినిషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) ఆధారిత సీసీటీవీ కెమెరాలు, డ్రోన్లతో మైదానం పరిసరాలను నిరంతరం గమనిస్తున్నారు. ఢిల్లీ పోలీస్ కమిషనర్ అనురాగ్ కుమార్ శనివారమే రాంలీలా మైదానం, పరిసర ప్రాంతాల్లో పర్యటించి ఏర్పాట్లను సమీక్షించారు.సభకు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు మాత్రమే అనుమతి ఉందని, రెచ్చగొట్టే ప్రసంగాలు చేయరాదని పోలీసులు నిర్వాహకులకు స్పష్టమైన షరతులు విధించారు. తాగునీరు, టాయిలెట్ వంటి సౌకర్యాలు కల్పించాలని సూచించారు.ఈ సభ కారణంగా మధ్య ఢిల్లీలో ట్రాఫిక్పై తీవ్ర ప్రభావం పడనుంది. రాజ్ఘాట్, ఢిల్లీ గేట్, ఐటీవో, అజ్మేరీ గేట్ సహా 10 ప్రాంతాల్లో దారి మళ్లింపులు ప్రకటించగా, 11 ప్రధాన రహదారులపై రద్దీ ఏర్పడే అవకాశం ఉంది. బహదూర్ షా జఫర్ మార్గ్, జవహర్లాల్ నెహ్రూ మార్గ్, బారాఖంబా రోడ్ వంటి కీలక మార్గాల్లో ప్రయాణించే వారు ప్రత్యామ్నాయ మార్గాలను ఎంచుకోవాలని పోలీసులు సూచించారు. అయితే, సమీపంలోని ఎల్ఎన్జేపీ, జీబీ పంత్ ఆసుపత్రులకు వెళ్లే అంబులెన్సుల కోసం ప్రత్యేక మార్గాలను ఏర్పాటు చేశారుమరోవైపు, దీపావళి పండుగ సీజన్లో ఈ సభ వల్ల తమ వ్యాపారానికి నష్టం వాటిల్లుతుందని స్థానిక వ్యాపారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ ర్యాలీకి తెలంగాణ నుంచి వచ్చే కార్యకర్తల కోసం రవాణా, పార్కింగ్ ఏర్పాట్లను ఎంపీలు మల్లు రవి, బలరామ్ నాయక్, వేం నరేందర్ రెడ్డి, చామల కిరణ్కుమార్ రెడ్డి పర్యవేక్షించారు.

వాణిజ్య సిలిండర్ ధర పెంపు నేటి నుంచే.. హోటళ్లపై భారం!

◆వాణిజ్య ఎల్పీజీ సిలిండర్ ధర రూ.10 పెంపు

◆విమాన ఇంధనం (ఏటీఎఫ్) లీటర్పై రూ.1.37 అధికం

◆గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పు లేదు

◆తాజా పెంపుతో హోటళ్లు, రెస్టారెంట్లపై అదనపు భారం

◆వరుసగా నాలుగో నెల ఏటీఎఫ్ ధరలను పెంచిన చమురు సంస్థలు



న్యూఢిల్లీ,నవంబర్1సామాన్యుడి అస్త్రం

దీపావళి పండగకు కొద్ది రోజుల ముందు సామాన్యులపై పరోక్షంగా భారం పడింది. చమురు మార్కెటింగ్ సంస్థలు వాణిజ్య అవసరాలకు వినియోగించే 19 కిలోల ఎల్పీజీ సిలిండర్ ధరను, విమాన ఇంధనం (ఏటీఎఫ్) ధరను మరోసారి పెంచాయి. ఈ కొత్త ధరలు నేటి (నవంబర్ 1) నుంచి అమల్లోకి వచ్చాయి. అయితే, గృహ వినియోగదారులకు ఊరటనిస్తూ 14.2 కిలోల డొమెస్టిక్ గ్యాస్ సిలిండర్ ధరలో ఎలాంటి మార్పు చేయలేదు.తాజా పెంపుతో 19 కిలోల కమర్షియల్ గ్యాస్ సిలిండర్ ధరపై రూ.10 పెరిగింది. దీంతో ఢిల్లీలో దీని ధర రూ.2,820కి చేరింది. స్థానిక పన్నులను బట్టి రాష్ట్రాల్లో ఈ ధరల్లో స్వల్ప తేడాలు ఉంటాయి. వాణిజ్య సిలిండర్ల ధరలు గత కొన్ని నెలలుగా తీవ్ర ఒడుదొడుకులకు లోనవుతున్నాయి. అక్టోబర్లో రూ.62.50, సెప్టెంబర్లో రూ.9.50 మేర ధరలు పెరిగాయి. అంతకుముందు జులై, ఆగస్టు నెలల్లో భారీగా తగ్గినప్పటికీ, ఫిబ్రవరి-జూన్ మధ్య కాలంలో ఈ సిలిండర్ ధర ఏకంగా రూ.1,373 పెరిగి రూ.3,113.50 గరిష్ఠ స్థాయికి చేరడం గమనార్హం. ఈ పెంపు హోటళ్లు, రెస్టారెంట్లు, ఇతర వాణిజ్య వినియోగదారులపై నేరుగా ప్రభావం చూపుతుంది.మరోవైపు, విమానయాన రంగానికి కీలకమైన ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయల్ (ఏటీఎఫ్) ధర కూడా పెరిగింది. లీటర్పై రూ.1.37 పెరగడంతో, దీని ధర రూ.138.50కి చేరింది. ఏటీఎఫ్ ధరలు పెరగడం ఇది వరుసగా నాలుగో నెల. గతంలో ఆగస్టులో లీటర్కు రూ.5, సెప్టెంబర్లో రూ.6.28, అక్టోబర్లో రూ.16 చొప్పున ధరలు పెరిగాయి. విమానయాన సంస్థల నిర్వహణ వ్యయంలో దాదాపు 40% వాటా విమాన ఇంధనానిదే కావడంతో, ఈ పెంపు విమాన టిక్కెట్ల ధరలపై ప్రభావం చూపే అవకాశం ఉంది.పెట్రోల్, డీజిల్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పులు చేయలేదు. అంతర్జాతీయ మార్కెట్లో ముడిచమురు ధరలు, రూపాయి-డాలర్ మారకం విలువ ఆధారంగా ప్రతి నెలా 1వ తేదీన చమురు సంస్థలు కమర్షియల్ గ్యాస్, ఏటీఎఫ్ ధరలను సవరిస్తుంటాయి. పండగ సీజన్లో ఈ ధరల పెంపు ఆతిథ్య రంగంపై అదనపు భారం మోపనుంది.

పండ్లు తినడంలో ఈ చిన్న మార్పులు చేసుకోండి..

పోషకాలు పుష్కలం!

- రోజూ 3 రకాల పండ్లు తీసుకోవాలని నిపుణుల సూచన
- యాపిల్, అరటి, నారింజ, జామ, బొప్పాయి మంచి ఆప్షన్స్ అంటున్న నిపుణులు
- భోజనాల మధ్య పండ్లు తినడం మంచిదని సూచన
- వ్యాయామానికి ముందు పండ్లు తీసుకోవచ్చని వెల్లడి
- పండ్లలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలం
- జ్యూస్ కంటే పూర్తిగా పండ్లను తినడమే మేలని సలహా



పండ్లు ఆరోగ్యానికి మంచివని తెలుసు. అందుకే చాలామంది రోజూ ఏదో ఒక పండు తింటుంటారు. మరికొందరు పండ్లతో జ్యూస్ చేసుకుని తాగుతారు. అయితే పండ్లలోని పూర్తి పోషకాలు అందాలంటే వాటిని తినే పద్ధతిలోనూ కొన్ని జాగ్రత్తలు అవసరమని పోషకాహార నిపుణురాలు నమామి అగర్వాల్ ఎన్డీటీవీ కథనంలో సూచించారు. రోజువారీ ఆహారంలో మూడు రకాల పండ్లను చేర్చుకోవడంతో పాటు, జ్యూస్‌కు బదులుగా నేరుగా పండ్లను తినాలని చెబుతున్నారు.

రోజూ పండ్లు తినాలి

యాపిల్, అరటిపండు, నారింజ, బొప్పాయి, జామ వంటి పండ్లలో విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు, పీచు పదార్థాలు ఉంటాయి. ఇవి శరీరానికి అవసరమైన పోషకాలను అందిస్తాయి. తీపి తినాలనే కోరిక కలిగినప్పుడు ప్యాకెట్ స్నాక్స్, చక్కెర ఎక్కువగా ఉండే పదార్థాలకు బదులుగా పండ్లను తీసుకోవడం మంచిదని నిపుణురాలు సూచిస్తున్నారు.

భోజనాల మధ్య తీసుకుంటే మంచిది

పండ్లను ప్రధాన భోజనంతో కలిపి తినడం కంటే మధ్యాహ్నం లేదా ఉదయం అల్పాహార సమయాల్లో తీసుకోవాలని సూచిస్తున్నారు. వ్యాయామానికి ముందు కూడా పండ్లు తినవచ్చు. వీటిలో ఉండే సహజ చక్కెర శరీరానికి వేగంగా శక్తిని అందిస్తుంది.

రోజూ 3 రకాల పండ్లు

ఒకే రకం పండుకు పరిమితం కాకుండా రోజూ మూడు రకాల పండ్లను ఆహారంలో చేర్చుకోవాలి. ఒక్కో పండులో ఒక్కో రకమైన విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి. అరటి, యాపిల్, నారింజ, బొప్పాయి, జామ వంటి పండ్లను మార్చి మార్చి తీసుకోవడం ద్వారా వివిధ పోషకాలు అందుతాయి.

జ్యూస్ వద్దు.. పండ్లనే తినండి

పండ్లను జ్యూస్‌గా చేసుకుని తాగడం కంటే నేరుగా తినడమే మంచిదని నిపుణులు చెబుతున్నారు. జ్యూస్ తయారీలో గుజ్జును తొలగిస్తే పీచు పదార్థాలు తగ్గిపోతాయి. అదే పండును పూర్తిగా తింటే ఫైబర్ అందుతుంది. ఇది జీర్ణక్రియకు తోడ్పడటంతో పాటు కడుపు నిండిన భావనను ఎక్కువసేపు ఉంచుతుంది.

టీవీ చూస్తూ భోజనం చేస్తున్నారా?..
జీర్ణ సమస్యలు కొనితెచ్చుకున్నట్లేనంటున్న నిపుణులు!

- టీవీ చూస్తూ తినడం వల్ల జీర్ణ సమస్యలు వస్తాయని నిపుణుల హెచ్చరిక
- పరధ్యానంగా తినడం వల్ల ఎక్కువ ఆహారం తీసుకుంటారని వెల్లడి
- భోజనానికి, స్క్రీన్ టైమ్‌కు సంబంధం లేకుండా ఉండటమే ఆరోగ్యకరం
- ప్రశాంతంగా తినాలని సూచిస్తున్న ఆయుర్వేద శాస్త్రం
- తినేటప్పుడు పరధ్యానం వల్ల కడుపు నిండిన సంకేతాలు అందవు



ఆధునిక జీవనశైలిలో చాలామందికి టీవీ లేదా స్మార్ట్‌ఫోన్ చూస్తూ భోజనం చేయడం ఒక అలవాటుగా మారిపోయింది. అయితే, ఈ అలవాటు తీవ్రమైన జీర్ణ సమస్యలకు దారితీస్తుందని ఆరోగ్య నిపుణులు, ఆయుర్వేద వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఇలా పరధ్యానంగా తినడం వల్ల తెలియకుండానే అధికంగా ఆహారం తీసుకోవడమే కాకుండా, అది సరిగా జీర్ణం కాక అనేక అనారోగ్యాలకు కారణమవుతుందని చెబుతున్నారు.స్క్రీన్ చూస్తూ తినేటప్పుడు మన పూర్తి ధ్యాస దానిపైనే ఉంటుంది. దీంతో ఆహారాన్ని వేగంగా, సరిగ్గా నమలకుండా మింగేస్తాం. ఈ ప్రక్రియలో కడుపు నిండిన సంకేతాలను మెదడుకు పంపే వ్యవస్థ నెమ్మదిస్తుంది. ఫలితంగా, మన శరీరానికి అవసరమైన దానికంటే ఎక్కువ ఆహారం తీసుకుంటాం. ఇది అజీర్తి, కడుపు ఉబ్బరం, గ్యాస్ వంటి సమస్యలకు కారణమవుతుంది. భోజనం సమయంలో టీవీ చూడటం వల్ల ముఖ్యంగా అధిక కేలరీలు ఉండే స్నాక్స్ ఎక్కువగా తింటున్నారని పలు అధ్యయనాలు కూడా స్పష్టం చేశాయి.భోజనం చేసేటప్పుడు ఎటువంటి పరధ్యానం ఉండకూడదని ఆయుర్వేదం స్పష్టంగా చెబుతోంది. ప్రశాంతమైన వాతావరణంలో, ఆహారంపై దృష్టి పెట్టి తినడం వల్ల పోషకాలు శరీరానికి సరిగ్గా అందుతాయని సూచిస్తోంది. మరీ వేడిగా లేదా చల్లగా కాకుండా గోరువెచ్చని ఆహారం తీసుకోవడం, భోజన సమయంలో అతిగా నీరు తాగకపోవడం, రాత్రి నిద్రకు కొన్ని గంటల ముందే భోజనం ముగించడం, తిన్న తర్వాత కాసేపు నడవడం వంటివి ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తాయని ఆయుర్వేదం వివరిస్తోంది.తినేటప్పుడు గంటల తరబడి ఒకేచోట కదలకుండా కూర్చోవడం జీర్ణక్రియను మరింత మందగింపజేస్తుంది. అందుకే, భోజనాన్ని వినోద కార్యక్రమాలతో కలపకుండా చూసుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఆహారం తీసుకునే సమయాన్ని కేవలం భోజనం కోసమే కేటాయించడం ద్వారా జీర్ణవ్యవస్థ పనితీరును మెరుగుపరచుకోవచ్చు. ఈ చిన్న మార్పు జీర్ణ సంబంధిత సమస్యలను దూరం చేయడమే కాకుండా, మొత్తం ఆరోగ్యాన్ని కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుంది.

విటమిన్ 'డి' లోపం.. ఈ లక్షణాలు కనిపిస్తున్నాయా? జాగ్రత్త!

- శరీరంలో కాల్షియం గ్రహించడానికి విటమిన్ 'డి' కీలకం
- లోపంతో ఎముకలు, కండరాల నొప్పులు, తీవ్ర అలసట
- సూర్యరశ్మి, కొన్ని ఆహారాలతో సహజంగా లభించే విటమిన్ 'డి'
- లోపం తీవ్రంగా ఉంటే వైద్యులను సంప్రదించడం తప్పనిసరి
- డాక్టర్ సలహా మేరకే విటమిన్ 'డి' సప్లిమెంట్లు వాడాలి

మారుతున్న జీవనశైలి, గంటల తరబడి కార్యాలయాలకే పరిమితం కావడం వంటి కారణాలతో అనేకమందిలో విటమిన్ 'డి' లోపం ఒక సాధారణ సమస్యగా మారుతోంది. ఇది నిశ్శబ్దంగా ఆరోగ్యంపై తీవ్ర ప్రభావం చూపుతుంది. శరీరంలో ఎముకలు, కండరాల పటుత్వానికి, కాల్షియంను గ్రహించడానికి విటమిన్ 'డి' అత్యంత కీలకం. దీనిని "సన్‌షైన్ విటమిన్" అని కూడా పిలుస్తారు. దీని లోపం వల్ల పలు ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి.

ప్రధాన లక్షణాలు ఏమిటి?

విటమిన్ 'డి' లోపం ఉన్నవారిలో తరచుగా ఎముకల నొప్పులు, ముఖ్యంగా నడుము నొప్పి, కండరాల బలహీనత వంటి లక్షణాలు కనిపిస్తాయి. చిన్న పనులకే తీవ్రంగా అలసిపోవడం, నీరసంగా అనిపించడం కూడా దీని లోపానికి సంకేతమే. సమస్య తీవ్రమైతే ఎముకలు పెళుసుబారి, వాటి బలం తగ్గుతుంది. కొందరిలో ఎముకలు మెత్తబడే ప్రమాదం కూడా ఉంటుంది. ఈ లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా అప్రమత్తం కావడం ఎంతో ముఖ్యం.

విటమిన్ 'డి' ఎలా పొందాలి?

విటమిన్ 'డి'ని పొందడానికి సూర్యరశ్మి ప్రధానమైన, సహజమైన మార్గం. ప్రతిరోజూ ఉదయం పూట కనీసం 15-20 నిమిషాల పాటు సురక్షితమైన సూర్యకాంతి శరీరానికి తగిలేలా చూసుకోవాలి. దీనితో పాటు కొన్ని ఆహార పదార్థాల ద్వారా కూడా విటమిన్ 'డి'ని పొందవచ్చు. గుడ్డులోని పచ్చసొన, చేపలు, యూవీ (ఖఎ) కాంతి ద్వారా పెంచిన పుట్టగొడుగులు, విటమిన్ 'డి' తో బలవర్ధకం చేసిన పాలు, ఇతర పాల ఉత్పత్తులు తీసుకోవడం మంచిది.

వైద్యుడిని ఎప్పుడు సంప్రదించాలి?

పైన పేర్కొన్న లక్షణాలు ఇతర ఆరోగ్య సమస్యల వల్ల కూడా రావచ్చు. కాబట్టి, విటమిన్ 'డి' లోపం ఉందని అనుమానం కలిగితే సొంత వైద్యం చేసుకోకుండా నిపుణులైన వైద్యుడిని సంప్రదించడం ఉత్తమం. వారి సలహా మేరకు రక్త పరీక్ష చేయించుకుని, లోపం ఏ స్థాయిలో ఉందో నిర్ధారించుకోవాలి. అవసరాన్ని బట్టి వైద్యులు సూచించిన మోతాదులో మాత్రమే సప్లిమెంట్లను వాడాలి. ఎముకల ఆరోగ్యమే మన శారీరక బలానికి ఆధారం కాబట్టి, విటమిన్ 'డి' ప్రాముఖ్యతను తెలుసుకుని ఆరోగ్యంగా ఉండటం ఎంతో అవసరం.



ఉపవాసంతో ఆరోగ్యం మెరుగవుతుందా? ఎక్కువసేపు పస్తులుంటే ఏమవుతుంది?



- జీవక్రియల పనితీరును మెరుగుపరచడంలో ఉపవాసానిది కీలక పాత్ర
- ఎక్కువసేపు పస్తులుంటేనే ఎక్కువ ప్రయోజనాలు కలుగుతాయనుకోవద్దని నిపుణుల సూచన
- ఉపవాసంతో పాటు కండరాల సంరక్షణకూ ప్రాధాన్యం ఇవ్వాలని సలహా
- తగినంత ప్రొటీన్, శక్తి అందకపోతే కండరాలు క్షీణించొచ్చని హెచ్చరిక
- అతిగా కేలరీలు తగ్గిస్తే శరీరం శక్తి వినియోగాన్ని తగ్గించుకుంటుందని వెల్లడి

బరువు తగ్గాలనుకునేవారు, ఆరోగ్యంపై శ్రద్ధ చూపేవారు ఈ మధ్య ఉపవాసానికి ప్రాధాన్యం ఇస్తున్నారు. రోజులో కొన్ని గంటలపాటు ఆహారానికి దూరంగా ఉండటం వల్ల శరీరానికి మేలు జరుగుతుందని భావిస్తున్నారు. నిజమే.. ఉపవాసం జీవక్రియల పనితీరును మెరుగుపరచడంలో తోడ్పడుతుంది. అయితే ఎక్కువ సేపు తినకుండా ఉంటే మరిన్ని ప్రయోజనాలు కలుగుతాయని అనుకోవడం పొరపాటే. సరైన పద్ధతి పాటించకపోతే కండరాల బలహీనత, పోషకాహార లోపం వంటి సమస్యలు ఎదురవుతాయని వైద్య నిపుణులు హెచ్చరిస్తున్నారు.

శరీరం శక్తిని ఎలా పొందుతుంది?

మన శరీరం శక్తి కోసం ప్రధానంగా గ్లూకోజ్, కొవ్వుపై ఆధారపడుతుంది. అవసరాన్ని బట్టి ఈ రెండింటిలో దేనిని ఉపయోగించుకోవాలో శరీరం నిర్ణయించుకుంటుంది. ఈ సామర్థ్యాన్నే మెటబాలిక్ ఫ్లెక్సిబిలిటీ అంటారు. ఉపవాస సమయంలో ఇన్సులిన్ స్థాయిలు తగ్గి, శరీరం నిల్వ ఉన్న కొవ్వును శక్తిగా ఉపయోగించుకోవడం మొదలుపెడుతుంది. ఎక్కువసేపు ఆహారం తీసుకోకపోతే కీటోన్ల ఉత్పత్తి కూడా పెరగవచ్చు. అయితే ఉపవాసం ఒక్కటే ఈ సామర్థ్యాన్ని మెరుగుపరచదు. ఆహార నాణ్యత, వ్యాయామం, జీవనశైలి కూడా కీలకమే.

బరువు తగ్గినా కండరాలు తగ్గకూడదు

ఉపవాసం ద్వారా బరువు తగ్గడం కంటే శరీరంలో కొవ్వు ఎంత తగ్గింది? కండరాలు ఎంతవరకు కాపాడుకోగలిగాం? అన్నది ముఖ్యం. వయసు పెరిగే కొద్దీ సహజంగానే కండరాల పరిమాణం తగ్గుతుంది. దీన్నే సార్కోపీనియా అంటారు. కండరాలు శరీర కదలికలకు, బలానికి మాత్రమే కాకుండా రక్తంలో చక్కెర స్థాయిల నియంత్రణకూ తోడ్పడతాయి. ఎక్కువసేపు లేదా తరచూ ఉపవాసం ఉండటం వల్ల అవసరమైన ప్రొటీన్, శక్తి అందక కండరాలు బలహీనపడే ప్రమాదం ఉంది. అందుకే సమతుల ఆహారం, తగినంత ప్రొటీన్, క్రమం తప్పని శక్తి పెంచే వ్యాయామాలు అవసరం.

మరీ తక్కువ తింటే జీవక్రియలపై ప్రభావం

బరువు తగ్గాలనే ఉద్దేశంతో ఎక్కువకాలం చాలా తక్కువ కేలరీలు తీసుకుంటే శరీరం అందుకు అనుగుణంగా మారుతుంది. శక్తి వినియోగాన్ని తగ్గించుకుంటుంది. దీన్నే అడాప్టివ్ థర్మోజెనెసిస్ అంటారు. ఫలితంగా బరువు తగ్గించే ప్రక్రియ కష్టతరమవుతుంది. అయితే ఉపవాసం వల్ల జీవక్రియలు శాశ్వతంగా దెబ్బతింటాయని భావించకూడదు. అతిగా ఆహారం తగ్గించడం, పోషకాలు అందకపోవడం వల్లే సమస్యలు తలెత్తుతాయని నిపుణులు చెబుతున్నారు.

అందరికీ ఒకే ఉపవాస పద్ధతి సరిపోదు

24 లేదా 36 గంటలపాటు ఉపవాసం ఉండాల్సిన అవసరం అందరికీ లేదు. కొందరికి రాత్రి భోజనం తర్వాత ఉదయం అల్పాహారం వరకు 12 గంటల విరామమే సరిపోవచ్చు. ముఖ్యంగా వ్యాయామం చేసేవారు తమ శరీర అవసరాలను దృష్టిలో పెట్టుకోవాలి. గర్భిణులు, పాలిచ్చే తల్లులు, తినే ఆహారంపై గతంలో సమస్యలు ఎదుర్కొన్నవారు, కొన్ని అనారోగ్య సమస్యలున్నవారు వైద్యుల సలహా లేకుండా ఉపవాసం ప్రారంభించకూడదు. రక్తంలో చక్కెర తగ్గించే మందులు వాడేవారు కూడా ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలి.

క్రమబద్ధమైన ఆహారమే అసలైన ఆరోగ్యం

ఎన్ని గంటలు ఆహారం తీసుకోకుండా ఉన్నామన్నది ఆరోగ్యానికి కొలమానం కాదు. శరీరానికి అవసరమైన పోషకాలు అందుతున్నాయా? కండరాల బలం నిలుస్తోందా? రోజువారీ పనులు ఉత్సాహంగా చేసుకోగలుగుతున్నామా? అన్నది ముఖ్యం. సమతుల ఆహారం, వ్యాయామం, తగినంత నిద్రకు ప్రాధాన్యం ఇవ్వాలి. ఉపవాసం ప్రారంభించే ముందు, ముఖ్యంగా ఆరోగ్య సమస్యలున్నవారు వైద్యులను సంప్రదించాలి. ఎక్కువసేపు పస్తులుండటం కంటే శరీరానికి సరిపోయే ఆహారపు అలవాట్లను క్రమం తప్పకుండా పాటించడమే మేలు.



అచ్చ తెలుగు అందానికి అరుదైన ఆఫర్?

రంగస్థలం' వంటి ఇండస్ట్రీ హిట్ తర్వాత రామ్‌చరణ్, డైరెక్టర్ సుకుమార్ కలయికలో రూపొందుతున్న మోస్ట్ అవేటెడ్ ప్రాజెక్ట్ 'ఆర్సీ 17'. నవంబర్ 1న ఈ చిత్రానికి సంబంధించిన ముహూర్తపు పూజా కార్యక్రమాలు హైదరాబాద్‌లో జరగనున్నాయి. ఈ నేపథ్యంలో, సినిమాలో రామ్‌చరణ్ సరసన నటించే హీరోయిన్ ఎవరనే విషయంపై కొన్ని రోజులుగా సోషల్ మీడియాలో రకరకాల పేర్లు వినిపించాయి. అయితే, అందరినీ ఆశ్చర్యపరుస్తూ ఈ క్రేజీ ప్రాజెక్టులో అచ్చ తెలుగు అమ్మాయి సాత్విక వీరవల్లికథానాయికగా ఛాన్స్ దక్కించుకున్నట్లు సమాచారం.బాలీవుడ్ యంగ్ బ్యూటీ సారా అర్జున్, మరాఠా అందం భాగ్యశ్రీ బోర్సేలు ఎంపికయ్యారని, వారిపై ఫొటోషూట్ జరిగిందన్న వార్తలూ వచ్చాయి. ఇక సాత్విక వీరవల్లి విషయానికి వస్తే.. ప్రస్తుతం దుల్కర్ సల్మాన్ హీరోగా నటిస్తున్న 'ఆకాశంలో ఒక తార' చిత్రంతో హీరోయిన్‌గా వెండితెరకు పరిచయమవుతోంది. ఆ డెబ్యూ సినిమా ఇంకా విడుదల కాకముందే, ఏకంగా రామ్ చరణ్ కాంబో సినిమాలో అవకాశం రావడం ఆమె కెరీర్‌కు బిగ్గెస్ట్ బ్రేక్ అని చెప్పవచ్చు. సుకుమార్ తన చిత్రాల్లో హీరోయిన్ పాత్రల నేటివిటీకి, నటనకు ఎక్కువ ప్రాధాన్యత ఇస్తుంటారు.ఈ కథా నేపథ్యానికి అచ్చమైన తెలుగుదనం ఉట్టిపడే ముఖం అవసరమని భావించి, పెద్ద స్టార్ హీరోయిన్లను పక్కన పెట్టి మరీ సుకుమార్ ఈ యంగ్ బ్యూటీకి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు టాలీవుడ్ టాక్.



అసలేం జరిగింది?!



హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్కొంత కాలంగా తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన విషయాలతో వార్తల్లో ఉంటున్నది. తాజాగా ఇన్‌స్టాగ్రామ్ స్టోరీస్‌లో ఈ ముద్దుగుమ్మ చేసిన ఓ పోస్ట్ ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తెరవెనుక ఏం జరిగిందో పూర్తిగా తెలియకుండా ఇతరుల గురించి నిర్ణయాలు తీసుకోవద్దని ఆమె పేర్కొనడం ఆసక్తిని కలిగిస్తోంది.తన పోస్టులో అనుపమ మాట్లాడుతూ.. "ఒకప్పుడు కొన్ని పనులు చేసినప్పుడు తప్పు చేసినట్లుగా భావించేలా చేశారు. అదే పనులు ఇప్పుడు వేరే వ్యక్తులు చేస్తుంటే ఎలాంటి అభ్యంతరం లేకుండా అంగీకరిస్తున్నారు. సంతోషాన్ని వ్యక్తం చేయడం, తనను ప్రేమించేవారిని అభినందించడం, జీవితంలోని చిన్న చిన్న ఆనందాలను ఆస్వాదించడం వంటి సాధారణ విషయాలకే ఒకప్పుడు తప్పు చేసినట్లుగా భావించేలా చేశారు.

'నగీనా'గా మారిన జాన్వీ..

యంగ్ బ్యూటీ జాన్వీ కపూర్ తన తల్లి, దివంగత నటి శ్రీదేవిని మరోసారి గుర్తుచేసుకున్నారు. హాలోవీన్ సెలబ్రేషన్ ను పురస్కరించుకుని, శ్రీదేవి కెరీర్‌లోనే ఒక మైలురాయిగా నిలిచిన 'నగీనా' (1986) సినిమాలోని ఆమె ఐకానిక్ లుక్‌ను రీక్రియేట్ చేశారు. అచ్చం తన తల్లిని పోలినట్టుగా సిద్ధమై, ఆ ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకోగా, అవి ప్రస్తుతం వైరల్ అవుతున్నాయి.వివరాల్లోకి వెళితే, హాలోవీన్ కోసం జాన్వీ కపూర్ 'నాగిన' చిత్రంలోని శ్రీదేవి పాత్రను ఎంచుకున్నారు.



రాప్తాడు ఘటనతో 'సినిమా'పై చర్చ..

సినిమాల్లో హింసాత్మక సన్నివేశాలు యువతపై ప్రభావం చూపుతున్నాయన్న చర్చపై దర్శకుడు రామ్‌గోపాల్ వర్మ స్పందించాడు. సినిమాల్లో హింసను చూపించడం వల్ల సమాజంలో నేరాలు పెరుగుతున్నాయని విమర్శించడం సరికాదన్నాడు. సినిమాలపై వస్తున్న విమర్శలు సరైన దిశలో లేవని అభిప్రాయపడ్డాడు. ఈ మేరకు ఆదివారం తన ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేశాడు. "కిడ్నాప్‌లు పెరుగుతున్నాయని రామాయణాన్ని నిందించడం ఎంత తప్పో.. హింస పెరుగుతోందని సినిమాలను నిందించడం కూడా అంతే తప్పు" అని వ్యాఖ్యానించాడు.అనంతపురం జిల్లా రాప్తాడులోని ఓ పాఠశాలలో నిన్న జరిగిన రంపం దాడి నేపథ్యంలో ఈ చర్చ మొదలైంది. 21 ఏళ్ల యువకుడు పదో తరగతి గదిలోకి వెళ్లి 15 ఏళ్ల బాలికపై ఎలక్ట్రిక్ రంపంతో దాడి చేసిన విషయం తెలిసిందే.



నేటితో 53 ఏళ్లు.. ఐశ్వర్యారాయ్ డైట్ సీక్రెట్ ఇదే..

బాలీవుడ్ నటి ఐశ్వర్యారాయ్ అందం, ఫిట్‌నెస్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. ప్రపంచవ్యాప్తంగా అభిమానులను సంపాదించుకున్న ఆమెకు నేటితో 53 ఏళ్లు. తన ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి ఆమె ఖరీదైన డైట్ ప్లాన్లు అనుసరిస్తారని చాలామంది అనుకుంటారు. కానీ ఆమె ఆహారపు అలవాట్లు మాత్రం చాలా సాదాసీదాగా ఉంటాయి. ఎన్డీటీవీ కథనం ప్రకారం, ఇంట్లో వండిన సాధారణ భోజనానికే ప్రాధాన్యం ఇస్తుంది. పప్పు, అన్నం, కూరగాయల వంటి సంప్రదాయ ఆహారమే తనకు ఇష్టమని గతంలో పలు ఇంటర్వ్యూల్లో వెల్లడించింది.



ఉదయం ఇలా మొదలు

ఐశ్వర్య ఉదయం నిద్రలేవగానే గోరువెచ్చని నీటిలో నిమ్మరసం, తేనె కలుపుకొని తాగుతుంది. అల్పాహారాన్ని మాత్రం స్కిప్ చేయదు. బ్రౌన్ బ్రెడ్ టోస్ట్, ఓట్స్ వంటి పీచు పదార్థాలు, ప్రొటీన్లు ఉండే ఆహారాన్ని తీసుకుంటుందట.

మధ్యాహ్నం ఇంటి భోజనమే

లంచ్‌లో పప్పు, చపాతీ, ఉడికించిన కూరగాయలకు ప్రాధాన్యం ఇస్తుంది. అన్నం, పప్పు, కూరలతో కూడిన సాధారణ భారతీయ భోజనం తనకు ఎంతో ఇష్టమని ఆమె గతంలో పేర్కొంది. ప్రత్యేకమైన ఆహార నియమాల కంటే సమతుల్యమైన ఇంటి భోజనానికే ప్రాధాన్యం ఇస్తుంది.

రాత్రి తేలికపాటి ఆహారం

రాత్రిపూట తక్కువ పరిమాణంలో ఆహారం తీసుకుంటుంది. బ్రౌన్ రైస్, గ్రిల్డ్ ఫిష్, ఉడికించిన కూరగాయలు వంటి పదార్థాలు ఆమె డిన్నర్‌లో ఉంటాయని సమాచారం. రోజంతా ఒకేసారి ఎక్కువగా తినకుండా చిన్న చిన్న పరిమాణాల్లో ఆహారం తీసుకోవడం కూడా ఆమెకు అలవాటు.

జంక్ ఫుడ్‌కు దూరం

నూనెలో వేయించిన పదార్థాలు, జంక్ ఫుడ్ కంటే తాజా పండ్లు, కూరగాయలు, నట్స్‌కు ప్రాధాన్యం ఇస్తుంది. రోజంతా తగినంత నీరు తాగుతూ శరీరాన్ని హైడ్రేటెడ్‌గా ఉంచుకుంటుంది. యోగా, నడక వంటి శారీరక వ్యాయామాలకూ ప్రాధాన్యం ఇస్తుంది.

అది సినిమా కాదు, చరిత్ర..



ప్రముఖ నటి సాయి పల్లవి త్వరలో రానున్న 'రామాయణం' చిత్రంలో సీతాదేవి పాత్రలో కనిపించనున్న విషయం విదితమే. ఈ ప్రతిష్ఠాత్మక పాత్ర కోసం తాను ఎలా సిద్ధమైందీ ఆమె తాజాగా వెల్లడించింది. అమితాబ్ బచ్చన్ వ్యాఖ్యాతగా వ్యవహరిస్తున్న 'కౌన్ బనేగా కరోడ్‌పతి' కార్యక్రమంలో పాల్గొన్న ఆమె.. ఈ పాత్ర పోషణలో ప్రార్థన, ధ్యానం కీలక పాత్ర పోషించాయని పేర్కొంది.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. "ఈ పాత్ర కోసం నేను ప్రధానంగా ప్రార్థనలు చేశాను. ఎందుకంటే మేము తెరకెక్కిస్తున్నది కేవలం సినిమా మాత్రమే కాదు.. ఇది చరిత్రగా నిలిచిపోతుంది. భవిష్యత్ తరాలు కూడా దీనిని వీక్షిస్తాయి. అందుకే ఆ పాత్రకు తగిన గౌరవం ఉండాలనే ఉద్దేశంతో ప్రార్థనలకే ప్రాధాన్యమిచ్చాను" అని వివరించింది.షూటింగ్ సమయంలో ఎదురయ్యే ఒత్తిడిని అధిగమించడానికి ధ్యానం ఎంతో తోడ్పడిందని సాయి పల్లవి తెలిపింది. "ఒత్తిడితో కూడిన పరిస్థితులు ఎదురైనప్పుడు.. 'ఇలాంటి సమయంలో సీతమ్మ ఎలా స్పందించేవారు?'

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.